తెలుగు డిజిటల్ దినపత్రిక
# సిరి
...People Voice | www.siridaily.com
బుధవారం, నవంబర్ 26, 2025 | సంపుటి-1 సంచిక-343 పేజీలు- 14
The Largest Readers Local Digital Daily

## రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ మోసం చేసింది




- స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు కోసం సమిష్టిగా కృషి చేయాలి
- మాజీ డిప్యూటీ స్పీకర్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి

11




# పైసలివ్వందే ఫైలు కదలదు!

3

## సర్కారు శాఖల్లో అవినీతిరాజ్యం!

- ఏసీబీ దాడులే ఇందుకు నిదర్శనం
- ఏ శాఖ చూసినా ఏమున్నది గర్వకారణం..
- ప్రభుత్వ కార్యాలయాలపై తగ్గిన పర్యవేక్షణ
- ఫలితం అవినీతికే అగ్రతాంబూలం

ప్రభుత్వ శాఖల్లో అవినీతి రాజ్యమేలుతోంది... పంచాయతీ కార్యదర్శుల నుంచి మొదలెడితే అన్ని శాఖల అధికారులు డబ్బులు తీసుకుంటూ దొరికిన ఘటనలు చాలా ఉన్నాయి. ఉమ్మడి జిల్లాలో ఇటీవల వరుసగా ఏసీబీ నిర్వహించిన దాడులు ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతికి అద్దం పడుతు న్నాయి. కాసులు పడందే ఫైలు కదలని పరిస్థితి. దీంతో సామాన్యులు నలిగిపోతున్నారు. ఒకవేళ నాయకులతో సిఫార్సు చేయించుకున్నా సరే బరువు పడకుండా ఏపనీ కావడం లేదు. అధికార, ప్రతిపక్ష పార్టీ అండదండలతో ప్రభుత్వ అధికారు లు, సిబ్బంది రెచ్చిపోతున్నారు. అందినకాడికి దోచు కుంటున్నారు. ఒకపక్క ఏసీబీ దాడులు జరుగుతున్నా వారు మాత్రం భయపడటం లేదు... ఇదంతా పాలనాపరమైన లోపమా...లేక సమాజంలో నాటుకుపోయిన రుగ్మతా అనేది అర్థం కావడం లేదు. ఏదిఏమైనా అంతిమ ఫలితం మాత్రం అవినీతికే అగ్ర తాంబూలం అందిస్తు న్నారు.. గతంలో కంటే ఈసారి ప్రభుత్వ కార్యాలయాలపై పర్యవేక్షణ లోపించడంతో అవినీతి అధికారులు మరింత రెచ్చిపోతున్నారు.

(ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్)

## కాంగ్రెస్ పార్టీలో కుమ్ములాటలు!

- టీపీసీసీ అధ్యక్షుని సమక్షంలో బహిర్గతం
- శివ్వంపేట కాంగ్రెస్‌లో గ్రూపు తగాదాలు
- రెండు వర్గాల మధ్య తోపులాట
- శివ్వంపేట భగలాముఖి ఆలయంలో మహేశ్‌కుమార్ గౌడ్ ప్రత్యేక పూజలు

14



నర్సాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో వర్గపోరు బహిర్గతమైంది. గతకొంత కాలంగా కాంగ్రెస్‌లో గ్రూపు విబేధాలు తారాస్థాయికి చేరాయి. మంగళవారం నాడు టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ సమక్షంలోనే శివ్వంపేట కాంగ్రెస్ నేతలు గొడవకు దిగారు. స్థానిక శ్రీ భగలాముఖి అమ్మవారి ఆలయంలో యాగశాల మండపం ప్రారంభోత్సవానికి టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ప్రత్యేకంగా హాజరయ్యారు. ఈ సమయంలోనే ఆయనకు స్థానిక కాంగ్రెస్ నేతలు భారీ స్వాగతం ఏర్పాటు చేశారు. క్రేన్ సహాయంతో గజమాలను వేయడానికి ప్రయత్నించగా ఒక్కసారిగా రభస ప్రారంభమైంది. గజమాల తాము వేస్తామంటే తామంటూ గొడవకు దిగారు. దీంతో ఒక్కసారిగా వాతావరణం రణరంగంగా మారింది. ఒకరిపై ఒకరు దూషణలు చేసుకుంటూ తోపులాటకు దిగారు. దీంతో ఉద్రిక్త పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి పోలీసులు నానా తంటాలు పడ్డారు. చివరికి ఇరువర్గాలను చెదరగొట్టి పరిస్థితిని చక్కదిద్దారు.

శివ్వంపేట, నవంబర్ 25(సిరిన్యూస్):

## గ్రామ పంచాయతీ ఎన్నికలకు సన్నద్ధం



- పకడ్బందీగా స్థానిక ఎన్నికలు నిర్వహించాలి
- ప్రశాంత వాతావరణంలో స్థానిక ఎన్నికలు నిర్వహించాలి
- అధికారులకు సెలవులు రద్దు
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

8

## మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం ముందుకు

- మహిళలని కోటీశ్వరులు చేయడమే లక్ష్యం
- ఇది ప్రజా ప్రభుత్వం మహిళల, రైతుల పక్షపాతి
- ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు

12



# జాడలేని కొనుగోలు కేంద్రాలు

- మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి
- కొనుగోలు కేంద్రానికి స్థలం కేటాయించాలి తహసిల్దార్‌కు రైతుల వినతి పత్రం
- రైతు సంఘం అధ్యక్షులు అమ్మగారి సదానంద రెడ్డి



**గుమ్మడిదల రూరల్ నంబర్ 25 ( సిరి న్యూస్ )** మొక్క జొన్న కొనుగోలు కేంద్రాలను తక్షణమే ప్రారంభించాలని రైతు సంఘం అధ్యక్షులు సదానంద రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం గుమ్మడి దల కేంద్రంలోని రైతు సంఘం కార్యాల యంలో ఆ సంఘం ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ ఏడాది మొక్క జొన్న సాగు అధికంగా సాగు చేశారని పంట దిగుబడి వచ్చినా నేటికీ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో రైతులు తక్కువ ధరకు ప్రైవేటు వ్యాపారులకు అమ్ము కుంటు న్నారని పేర్కొన్నారు. మొక్కజొన్నకు కొనుగోలు ధర రూ.2400 ఉండగా ప్రైవేటు వ్యాపారులు రూ.1800 వరకు మాత్రమే కొనుగోలు చేస్తూ దోపిడీకి పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రైవేటు వ్యాపా రుల దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేశారు. దీంతో రైతులు తమ పంటను విక్రయించడానికి సౌకర్యవంతమైన స్థలంగా మండల కేంద్రంలోనే అధికారిక కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయవలసిన అవసరం ఉందని పేర్కొన్నారు. రైతులకు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన ఇబ్బంది తొలగించడానికి, సరైన మద్దతు ధర అందుకోవడానికి ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.

## కొనుగోలు కేంద్రానికి స్థలం కేటాయించాలి తహసిల్దార్‌కు రైతుల వినతి



గుమ్మడిదల మండల కేంద్రంలో మొక్క జొన్న కొనుగోలు సీజన్ ప్రారంభం కానుండ డంతో కొనుగోలు కేంద్రం మరియు గోదాముల ఏర్పాటు అత్యవసరమైందని రైతులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో గుమ్మడిదల రైతు సంఘం అధ్యక్షులు అమ్మగారి సదానంద రెడ్డి ఆధ్వర్యంలో రైతులు కలిసి మండల తహసిల్దార్ పరమేశం వినతి పత్రం అందజేశారు. మాట్లాడుతున్న రైతులు మండలంలోని రైతులు ఇబ్బందు లు పడకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రం ఏర్పాటు కావాలని అలాగే ధాన్యం నిల్వ చేసుకునేందుకు తగిన గోదాముల కోసం ప్రభుత్వ స్థలం కేటాయించాలని కోరారు. రైతులకు నష్టాలు కలగకుండా పారదర్శకంగా మరియు వేగంగా కొనుగోలు చేపట్టేందుకు కొనుగోలు కేంద్రం అత్యవసరమని తెలిపారు. ఈ సందర్భంగా సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి కిచన్నగారి శ్రీనివాస్ రెడ్డి మంద భాస్కర్ రెడ్డి కమటం సుధాకర్ రెడ్డి బుచ్చగారి చిన్న కృష్ణారెడ్డి ముత్యాల మోహన్ రెడ్డి కమటం జైపాల్ రెడ్డి పాల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు



## మా గ్రామాన్ని కాపాడండి సారు.. రైతులు ఆవేదన

### తహసిల్దార్ కార్యాలయం ఎదుట రైతుల ధర్నా తహసిల్దార్ పరమేశంకి వినతిపత్రం అందజేసిన దోమడుగు గ్రామస్తులు

**గుమ్మడిదల రూరల్, నవంబర్ 25 ( సిరి న్యూస్ ) :** మా గ్రామాన్ని కాపాడండి సారు అంటూ తహసిల్దార్ కార్యాలయం ఎదుట రైతులు ధర్నా నిర్వహించారు మంగళవారం గుమ్మడిదల మండల పరిధిలోని దోమడుగు గ్రామంలోని నల్లకుంటను ఎర్రకుంటగా మార్చిన హెటిరో యూనిట్ వన్ పరిశ్రమను మూసివేయాలంటూ గత మూడు నెలలుగా పోరాటం చేస్తున్న ఎవరు మా బాధను పట్టించుకోవడం లేదంటూ దోమడుగు రైతులు గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు అనంతరం రైతులు మాట్లాడుతూ మూడు నెలల నుండి మా గ్రామస్తులం అందరం రోడ్డుపైకి వచ్చి నిరసనలు తెలుపుతూ అధికారులకు విన్నవించుకున్న మా బాధను ఎవరు పట్టించుకోవడం లేదని పరిశ్రమపై ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రజల పక్షాన నిలబడి రాబోయే రోజుల్లో మాకు జరిగే ముప్పును గుర్తించి వ్యర్థ జలాలను వదిలిన పరిశ్రమపై తగిన చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య సభ్యులుగా పాల్గొన్న సంగారెడ్డి జిల్లా తెలంగాణ పొల్యూషన్ కమిటీ జేఏసీ అశోక్ తెలంగాణ స్టేట్ జాక్ అధ్యక్షురాలు ఆర్ లక్ష్మి కన్వీనర్ మానస జేఏసీ సభ్యులు చంద్రారెడ్డి పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ గత మూడు నెలల నుండి జరుగుతున్నటువంటి పోరాటం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించినప్పటికీ అధికారుల్లో మాత్రం చలనం రాకపోవడానికి కారణం ఏమిటో అని పరిశ్రమ యజమాన్యాలు ఇస్తున్న నజరానాలకు తలొగ్గకుండా గ్రామీణ ప్రజల ముప్పును పరిగణలోకి తీసుకొని వెంటనే సంబంధిత అధికారులు రసాయన వ్యర్థ జలాలను వదులుతున్న పరిశ్రమపై చర్యలు తీసుకోవాలన్నారు లేని పక్షాన ఉద్యమాన్ని మరింత ఉద్రిక్తం చేస్తామని తెలిపారు తహసిల్దార్ పరమేశంకి వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు బాల్ రెడ్డి మంగయ్య బాలరాజు గౌడ్ యాదగిరి శ్వేచ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఎల్లయ్య నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి కావాలి ఐలేష్ కొత్తపల్లి మల్లేశం గౌడ్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నియోజక వర్గ అభివృద్ధి కే ప్రాధాన్యం

- క్యాసారంలో 3 కోట్ల 25 లక్షల రూపాయలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు
- ఎమ్మెల్యే జిఎంఆర్



**పటాన్‌చెరు నవంబర్ 25, (సిరి న్యూస్):** పటాన్ చెరు నియోజ క వ ర్గం అభివృద్ధి కే ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నట్లు శాసన సభ సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మండల పరిధి లోని క్యాసారం గ్రామంలో మూడు కోట్ల 25 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కిర్బీ పరిశ్రమ నుండి క్యాసారం మీదుగా ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ వరకు వెళ్లే ప్రధాన రహదారిలో పరిధిలో ప్రజల సౌకర్యార్థం రెండు కోట్ల 75 లక్షల రూపాయల అంచనా వ్యయంతో హై లెవెల్ బ్రిడ్జి నిర్మించడం జరిగిందని తెలిపారు. క్యాసారం గ్రామంలోని విద్యార్థుల సౌకర్యార్థం 50 లక్షల రూపాయలతో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు నియోజకవర్గ పరిధిలోని ప్రతి గ్రామం, పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుని వెళ్ళడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు.



# జాతీయస్థాయి విజేతలకు అభినందనలు

- సైన్స్ ఫెయిర్ రాష్ట్రీయ బాల వైజ్ఞానిక ప్రదర్శన (ఆర్ బీ వీ పీ 2025)
- ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అభినందనలు తెలిపిన జిల్లా కలెక్టర్, విద్యాశాఖ అధికారి

పటాన్ చెరు నవంబర్ 25, (సిరి న్యూస్): 52 వ రాష్ట్రీయ బాల వైజ్ఞానిక ప్రదర్శన (ఆర్ బీ వీ పీ 2025) నవంబర్ 18 వ తేదీ నుండి 23 వ తేదీ వరకు మధ్యప్రదేశ్ రాష్ట్రంలో భూపాల్ లోని ఆర్ ఐ ఈ ప్రాంగణంలో జరిగింది. ఈ బాల వైజ్ఞానిక ప్రదర్శనకు మన సంగారెడ్డి జిల్లా నుండి ఏకైక ప్రాజెక్టు ఎన్నికైన విషయం అందరికీ తెలిసిందే. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇస్నాపూర్ విద్యార్థులు అంకిత్ కుమార్, శాంసన్ రూపొందించిన స్మార్ట్ లైఫ్ సేవర్ స్టిక్ ఫర్ ఫార్మర్స్ అనే ప్రాజెక్టును జాతీయస్థాయిలో ప్రదర్శించి జాతీయ స్థాయిలో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రత్యేక బహుమతిని గెలుచుకొన్నారు. అదే విధంగా వారు తయారు చేసిన ప్రాజెక్టు రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని గమనించిన నిర్వాహకులు ఈ ప్రాజెక్టుకి పేటెంట్ హక్కుల కోసం కావలసిన పత్రాలు అన్నింటిని సిద్ధం చేసి సంబంధిత అధికారులకు అందించి పేటెంట్ వచ్చే విధంగా ప్రయత్నిస్తామని కూడా తెలియజేశారు. జాతీయ స్థాయిలో విశేష ప్రతిభ కనబరిచిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇస్నాపూర్ విద్యార్థులు అంకిత్ కుమార్, శాంసన్ లను, వారి గైడ్ టీచర్ భాస్కర్ దేశ్ ని, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, సీ ఎం ఓ వెంకటేశం, ఏ ఎం ఓ బాలయ్య, జిల్లా సైన్స్ అధికారి సిద్ధారెడ్డి, డిసిఇబి సెక్రెటరీ లింబాజీ, జీ సీ ఈ ఓ సునీత కన్నా గారు మరియు ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ వెంకటస్వామి గారు అభినందించడం జరిగింది.




# పైసలివ్వందే ఫైలు కదలదు!

## సర్కారు శాఖల్లో అవినీతిరాజ్యం!

- ఏసీబీ దాడులే ఇందుకు నిదర్శనం
- ఏ శాఖ చూసినా ఏమున్నది గర్వకారణం..
- ప్రభుత్వ కార్యాలయాలపై తగ్గిన పర్యవేక్షణ
- ఫలితం అవినీతికే అగ్రతాంబూలం

**ప్రభుత్వ శాఖల్లో అవినీతి రాజ్యమేలుతోంది... పంచాయతీ కార్యదర్శుల నుంచి మొదలెడితే అన్ని శాఖల అధికారులు డబ్బులు తీసుకుంటూ దొరికిన ఘటనలు చాలా ఉన్నాయి. ఉమ్మడి జిల్లాలో ఇటీవల వరుసగా ఏసీబీ నిర్వహించిన దాడులు ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతికి అద్దం పడుతున్నాయి. కాసులు పడందే ఫైలు కదలని పరిస్థితి. దీంతో సామాన్యులు నలిగిపోతున్నారు. ఒకవేళ నాయకులతో సిఫార్సు చేయించుకున్నా సరే బరువు పడకుండా ఏపనీ కావడం లేదు. అధికార, ప్రతిపక్ష పార్టీ అండదండలతో ప్రభుత్వ అధికారు లు, సిబ్బంది రెచ్చిపోతున్నారు. అందినకాడికి దోచుకుంటున్నారు. ఒకపక్క ఏసీబీ దాడులు జరుగుతున్నా వారు మాత్రం భయపడటం లేదు... ఇదంతా పాలనాపరమైన లోపమా...లేక సమాజంలో నాటుకుపోయిన రుగ్మతా అనేది అర్థం కావడం లేదు. ఏదిఏమైనా అంతిమ ఫలితం మాత్రం అవినీతికే అగ్ర తాంబూలం అందిస్తు న్నారు.. గతంలో కంటే ఈసారి ప్రభుత్వ కార్యాలయాలపై పర్యవేక్షణ లోపించడంతో అవినీతి అధికారులు మరింత రెచ్చిపోతున్నారు.**

(ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్)

ఏ శాఖ చూసినా ఏమున్నది గర్వకారణం సర్వం అవినీతిమయం... కాసులదే రాజ్యం అన్నట్టు నడుస్తుంది అక్రమార్కుల రాజ్యం. కాసులు చూపిస్తే తప్ప కనికరం చూపకుండా.. పైసలు చూపనిదే ఫైలు కదలడం లేదంటే అవినీతి ఊడలు ఏ మేరకు పారాయి ఊహిస్తేనే అర్థం అవుతుంది. ప్రభుత్వ కార్యాలయాలు అవినీతిమయంగా మారాయి. అధికారులు, ఉద్యోగులు ప్రతి పనికీ డబ్బులు డిమాండ్ చేస్తూ ప్రజలను జలగల్లా పీక్కుతింటున్నారు. దళారులు లేకుండా ఏ కార్యాలయంలోనూ సామాన్యులకు చిన్న పని కూడా కావడం లేదు. రెవెన్యూ, మున్సిపల్ కార్యాలయాల వద్ద దళారులు రాజ్యమేలుతుండగా.. రవాణా, రిజిస్ట్రేషన్ కార్యాలయాల వద్ద ఏజెంట్లు, డాక్యుమెంటు రైటర్లు చక్రం తిప్పుతున్నారు. పోలీసు స్టేషన్ల వద్ద కూడా కొంతమంది అధికారపార్టీ నాయకులు హవా నడిపిస్తున్నారు. మరికొన్ని ప్రాంతాల్లో స్టేషన్‌కు ఒకరిద్దరు కానిస్టేబుళ్లు ప్రత్యేక ఏజెంట్లుగా మారి పోలీసు అధికారులకు వసూలు పనులు చక్కబెడుతున్నారు. ఇక ఇంజనీరింగ్ విభాగాల్లో అయితే నేరుగా పర్సంటేజీల పేరుతో కాంట్రాక్టర్ల వద్ద ముందే వసూలు చేయడం పరిపాటైంది.

### రెవెన్యూలో అదే జోరు...

ప్రధానంగా రెవెన్యూ కార్యాలయాల్లో అవినీతి రాజ్యమేలుతోంది. క్షేత్రస్థాయి నుంచి తహసీల్దార్ కార్యాలయాలు, ఆర్డీవో కార్యాలయాల వరకు చివరకు కలెక్టరేట్‌లోనూ ప్రతి పనికీ ఓ రేటు నడుస్తోంది. ఆ మేరకు ఇస్తేనే ఫైలు కదులుతోంది. పట్టాదారు పాస్ పుస్తకాలు, భూముల ఆన్‌లైన్, సర్వేలతోపాటు సచివాలయాల నుంచి ఇచ్చే సర్టిఫికెట్ల వరకు ఇదే తంతు. ఈ అవినీతి వ్యవహారాల నేపథ్యంలో ఏసీబీకి చిక్కిన సందర్భాలు చాలా ఉన్నాయి. అలాగే సర్వేయర్లు, ఆర్ఐలు, డీటీలు, తహసీల్దార్లు కూడా పట్టుబడ్డారు. అయినా ఆ శాఖలో ఎటువంటి మార్పు లేదు.

### మున్సిపల్ కార్యాలయాలు అవినీతి కంపు...

జిల్లాలో మున్సిపల్ నుంచి గ్రామ పంచాయతీల వరకూ అవినీతికి కేరాఫ్‌గా మారాయి. బిల్డింగ్ ప్లాన్ల విషయంలో దళారుల ప్రమేయం అధికంగా ఉంటోంది. వారే వ్యవహారం మాట్లాడి సెటిల్ చేస్తారు. ప్లాన్ అప్రూవల్ నుంచి పన్నుల విధింపు వరకూ లక్షలాది రూపాయల మామూళ్లు ఇవ్వాల్సిందే. అలాగే పన్ను వేయించుకోవాలన్నా, మంచినీళ్ల కొళాయి కనెక్షన్ కావాలన్నా అడిగినంత సమర్పించాల్సిందే. ఇక్కడ కిందినుంచి పైస్థాయి వరకు వాటాలు మామూలైపోయింది. దీంతో సామాన్యులు వణికిపోతున్నారు. పనులు చేయించుకోవాలని నేరుగా కార్యాలయాలకు వెళితే అక్కడ ఫైళ్లు ముందుకు కదలవు. ఇలా నేరుగా ఉద్యోగులే లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడిన ఘటనలు చాలా ఉన్నాయి.

### రవాణాశాఖ కార్యాలయాల్లో ప్రతి పనికీ ఒక రేటు...

రవాణా శాఖ కార్యాలయాల్లో ప్రతిపనికీ ఒక రేటు నిర్ణయించి ఏజెంట్లు సామాన్యులను లూటీ చేస్తున్నారు. ఎల్ఎల్ఆర్ నుంచి, డ్రైవింగ్ లైసెన్సులు, వాహనాల ఫిట్‌నెస్‌లు నిత్యం జరుగుతుంటాయి. నేరుగా ఆన్‌లైన్‌లో స్లాట్ బుక్ చేసుకుని లైసెన్స్‌ల కోసం వెళితే అక్కడ కచ్చితంగా ఫెయిల్ కావడం ఖాయం. అదే ఏజెంట్ కోడ్‌తో వెళితే పాస్ గ్యారెంటీ. అందుకే దాదాపు అందరూ ఏజెంట్లను ఆశ్రయిస్తున్నారు. ఉదాహరణకు ఎల్ఎల్ఆర్‌కు ప్రభుత్వానికి చలనా రూపంలో చెల్లించాలి. అయితే ఏజెంట్లు అదనంగా వసూలు చేస్తున్నారు. అందులో కొంత అక్కడ ఇన్‌స్పెక్టర్లకు ఇవ్వాలని బహిరంగంగా చెబుతున్నారు. అదేవిధంగా హెవీ లైసెన్స్‌కు ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. ఇక వాహనాల ఫిట్‌నెస్ కోసం వాహనదారుల దగ్గర అధికంగా వసూలు చేస్తున్నారు.

### రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో ఫీజ్ టూ ఫీజ్

రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో డాక్యుమెంట్ రైటర్లదే పెత్తనం. అధికారుల అండదండలతో వారు లావాదేవీలు నడుపుతున్నారు. వారు చెప్పిందే రేటు. ఎటువంటి రిజిస్ట్రేషన్ చేయాలన్నా రైటర్లు ఇట్టే పనికానిచ్చేస్తారు. నిమిషాల్లో వ్యవహారాలను చక్కబెట్టేస్తారు. అందుకు సంబంధించి ఫీజ్ టూ ఫీజ్ నడుస్తోంది. ఒక డాక్యుమెంటు రిజిస్ట్రేషన్‌కు సుమారు రూ.50వేలు ప్రభుత్వానికి చలానా రూపంలో చెల్లించాల్సి ఉంటే అక్కడ కార్యాలయంలో మరో రూ.50వేలు అదనంగా సమర్పించాలి. అప్పుడే రిజిస్ట్రేషన్ పూర్తవుతుంది. అంతేకాదు మార్కెట్ విలువ తగ్గింపు పేరుతో మాయాజాలం చేసి డాక్యుమెంట్ రైటర్లు అధికారులతో కుమ్మక్కై ఇష్టానుసారంగా దోపిడీకి పాల్పడుతున్నారు.

### పోలీసు శాఖలో...

ప్రతి కేసులో బెయిల్ ఇచ్చిన ప్రతి ఒక్కరి వద్ద రూ.10వేలు తగ్గకుండా వసూలు చేయడం పోలీసు శాఖలో సర్వసాధారణమైంది. చిన్నచిన్న ఫిర్యాదులపై విచారణ కోసం పిలిచి రాజీలు చేసి ఇరుపక్షాల వద్ద డబ్బులు వసూలు చేస్తున్నారు. సివిల్ కేసులు సెటిల్‌మెంటు చేసి లక్షల్లో దండుకుంటున్నారు. రాత్రివేళ ఎవరినీ స్టేషన్‌లో ఉంచకూడదన్న నిబంధన కూడా పోలీసులకు వరంగా మారింది. రాత్రి ఇంటికి పంపినందుకు నజరానా ముట్టాల్సిం దే. ఏ దాడి చేసినా డబ్బులే. అక్రమ రవాణా కాసుల వర్షం కురిపిస్తోంది. పోలీసులు ఏసీబీకి దొరకడమే అందుకు నిదర్శనం.

### ఇంజనీరింగ్ విభాగాల్లో పర్సంటేజీలు....

ఇంజనీరింగ్ విభాగాల్లో పర్సంటేజీ మామూలైపోయింది. ఎక్కడ నిర్మాణ పనులు చేపట్టినా 20 నుంచి 30శాతం ఇటు అధికారులకు అటు అధికార పార్టీ నేతలకు ముట్టజెప్పాల్సిందే. ఇలా వసూలు చేసిన మొత్తం కేడర్ వారీగా ఆయా కార్యాలయాల్లో సర్దుబాట్లు జరుగుతాయి. దీంతో కాంట్రాక్టర్లు ఇష్టానుసారం నిర్మాణ పనులు చేసినా అధికారులు పట్టించుకోరు. ఇప్పటికైనా అధికారులు తీరు మార్చుకోవడంతో పాటు జనానికి పారదర్శకంగా సేవలందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రభుత్వ కార్యాలయాలు అవినీతిరహితంగా మారినప్పుడే పారదర్శకమైన సేవలు పౌరులకు అందుతాయి.

# అర్హులైన వారందరికీ ఇందిరమ్మ చీరలు





## ఆత్మ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి

**గుమ్మడిదల, నవంబర్ 24 (సిరి న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి పెద్దపీట వేస్తుందని, అర్హులైన వారందరికీ ఇందిరమ్మ చీరలు పంపిణీ కార్యక్రమం ఉంటుందని పఠాన్ చెరువు డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గుమ్మడిదల మండల పరిధిలోని కొత్తపల్లి, నల్లవల్లి, మంబాపూర్, అనంతారం, కానుకుంట, వీరారెడ్డిపల్లి, రాంరెడ్డి భావి, నాగిరెడ్డిగూడెం గ్రామంలో మంగళవారం మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాని మండల పార్టీ అధ్యక్షులు నర్సింగరావుతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు అందరికీ కాలంలో అందుతున్నది. ఇందిరమ్మ ఇంటి నిర్మాణంతో చాలామంది సొంత ఇంటి కలలు నెరవేర్చుకున్నారు. కుటుంబ అభ్యున్నతిలో మహిళలే కీలకమని, భవిష్యత్ తరాల బాగు కోసం పిల్లలను చక్కగా చదివించాలని హితువు పలికారు. మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల వైపు పిల్లలు పెడదారి పట్టకుండా కాపాడుకోవాలని, నిపుణులైన ఉపాధ్యాయులు, మెరుగుపడిన సదుపాయాలతో కూడిన ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చదివించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఉమాదేవి, ఏపిఎం నరేందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి జిన్నారం మండల మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్,మద్ది వీరారెడ్డి, గోవర్ధన్ గౌడ్, కిరణ్ రెడ్డి, మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### కానుకుంటలో సీసీ రోడ్డుకు శంకుస్థాపన

కానుకుంట గ్రామంలో సిఎస్ఆర్ నిధులు ద్వారా నిర్మాణం చేపట్టే సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు.



# ఎమ్మెల్యే చింతకు నారికేళ పూజా కార్యక్రమానికి ఆహ్వాన పత్రిక

## సాహితీ రాము గురు స్వామి.

**సదాశివపేట. నవంబర్ 25(సిరి న్యూస్) :** సంగారెడ్డి లోని ఓడిఎఫ్ కాలనీలో సాహితి రాము గురు స్వామి గృహం వద్ద 18వ మహా పడిపూజ, నారికేళ పూజా కార్యక్రమానికి ఎమ్మెల్యే చింత ప్ర భాకర్ కు ఆహ్వాన పత్రిక ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సాహితీ రాము గురు స్వామి మాట్లాడుతూ ఆదివారం నాడు 18వ నారికేళ పూజా కార్యక్రమానికి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ కు ఆహ్వాన పత్రిక ఇవ్వడం జరిగిందని, ఆదివారం నాడు అత్యంత భారీ ఎత్తుగా మహా పడి పూజ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు, శ్రీశైలం గౌడ్, పరమేశ్వర్ గౌడ్, విశ్వనాథ్ రావు, సత్యనారాయణ, శివరాజు పాటిల్, చింత గోపాల్, చింత సాయినాథ్, బరాడి శివ, జయరాములు గౌడ్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బిస్లరి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

- తొలగించిన కార్మికులను వెంటనే విధులకు తీసుకోవాలి
- పాశమైలారం ఇండస్ట్రియల్ క్లస్టర్ (సిఐటియు ) కన్వీనర్ యూనియన్ అధ్యక్షులు అతిమేల మాణిక్
- బిస్లరీ ఇంటర్నేషనల్ పరిశ్రమ కార్మికులు మోకాళ్ళపై ఉండి నిరసన




**పటాన్ చెరు, నవంబర్ 25, (సిరి న్యూస్):** బిస్లెరి ఇంటర్నేషనల్ పరిశ్రమలో చట్టబద్ధంగా యూనియన్ ఏర్పాటు చేసుకున్న కార్మికులను తొలగిస్తుంటే కార్మిక శాఖ యాజమాన్యంపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని పాశ మైలారం ఇండస్ట్రియల్ క్లస్టర్ (సిఐటియు) కన్వీనర్, బిస్లెరీ యూనియన్ అధ్యక్షులు అతిమేల మాణిక్ అన్నారు. ఈ రోజు ఐడిఏ పాశ మైలారం లోని బిస్లరీ ఇంటర్నేషనల్ పరిశ్రమ ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో మొకాళ్ళ పై కూర్చుని ఆందోళన చేశారు. సందర్భంగా అతిమేల మాణిక్ మాట్లాడుతూ ట్రేడ్ యూనియన్ చట్టం ప్రకారం కార్మికులు యూనియన్ ఏర్పాటు చేసుకున్నారని దీంతో యాజమాన్యం కక్ష సాధింపు చర్యలతో ఐదు మంది కార్మికులను చట్టానికి విరుద్ధంగా తొలగించిందని అన్నారు. తొలగించి 25 రోజులైనా యాజమాన్యం కాలయాపన చేస్తుందని అన్నారు. చట్టాన్ని ఉల్లంఘిస్తున్న యాజమాన్యంపై చర్యలు తీసుకోవాల్సిన కార్మిక శాఖ అధికారులు నిమ్మకి నిరేత్తినట్టుగా వ్యవహరిస్తున్నారని అన్నారు. అనేక సంవత్సరాల నుంచి వర్షం అభివృద్ధి కోసం పనిచేస్తున్న కార్మికులు సంక్షేమాన్ని పట్టించుకోవడం లేదని అన్నారు కనీసం తాగునీరు, మూత్రశాలలు, క్యాంటీన్, వంటి సౌకర్యాలు కల్పించడం లేదని అన్నారు. కార్మికులను బానిసలుగా చూస్తుందని అన్నారు. కార్మిక శాఖ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ అధికారులకు విన్నవించిన ప్రయోజనం లేకుండా పోతుందని అన్నారు. యాజమాన్యానికి తోత్తులుగా వ్యవహరిస్తున్నారని అన్నారు. తొలగించిన కార్మికులను బే షరతుగా వెంటనే తీసుకోవాలని డిమాండ్ చేశారు పరిశ్రమలో కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. చట్టాన్ని ఉల్లంఘించి కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న బిస్లెరీ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని సిఐటియు డిమాండ్ చేసింది. లేని పక్షంలో పెద్ద ఎత్తున కార్మికులను సమీకరించి పోరాటం ఉద్రిక్తం చేస్తామని హెచ్చరించారు. ఈ ఆందోళన కార్యక్రమంలో క్లస్టర్ సిఐటియు నాయకులు రాజు యూనియన్ జనరల్ సెక్రెటరీ శేఖర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ నాగరాజు, కోశాధికారి నవీన్, జాయింట్ సెక్రెటరీ అజయ్, కమిటీ సభ్యులు రాము, తదితరులు పాల్గొన్నారు






# నేరడిగుంట గ్రామంలో ఇందిరమ్మ చీరల పంపిణీ

**అందోల్ నవంబర్ 25 (సిరిన్యూస్)** అందోల్ మండల్ నేరేడు గుంట గ్రామంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశానుసారంతో అందోల్ మండల్ నేరడి గుంట గ్రామంలో మహిళ శక్తి పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ మహిళలకు మరియు అక్క చెల్లెలకు మహిళా సంఘం సహాయక సంఘాలకు నాణ్యత ఇందిరమ్మ చీరల పంపిణీ చేశారు. మాజీ ఎంపీటీసీ మిద్దెల రాజిరెడ్డి మాట్లాడుతూ మహిళా ఉన్నతి తెలంగాణ ప్రగతి అనే నమ్మకంతో కోటి మంది అన్ని వర్గాల మహిళలను కోటేశ్వరరావు చేయాలని సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ఆయన అన్నారు. వడ్డీ లేని రుణాల డ్వాక్రా మహిళకు రుణాలను మంజూరు చేయడం జరిగిందని ఆయన అన్నారు. డిసెంబర్లో ప్రతి ఇంటి మహిళకు 2500 రూపాయలు పెన్షన్ రూపంలో ఉండేలా మహాలక్ష్మి పథకం అందజేయబోతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శివరాజ్, మిద్దెల రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాలీ రెడ్డి, సంగన్న, బేగరి మణి, వారధి శరణప్ప, బ్రాహ్మణపల్లి శివశంకర్, డప్పు కృష్ణ, మంగలి నాగేష్, జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ బహుజన ప్రసాద్, మహిళా సంఘాల సునీత, అశోక్, మహిళా సంఘాల ఆడపడుచులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సమస్యల ను పరిష్కరించండి

### కౌన్సిల్ సమావేశంలో కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్

**పటాన్ చెరు, నవంబర్ 25, (సిరి న్యూస్)** అతి పెద్ద పారిశ్రామిక వాడ గా పేరు పొందిన పటాన్ చెరు లో ఎన్నో సమస్యలు పేరుకు పోయాయని వాటిని యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని 113 వ డివిజన్ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ అన్నారు. హైదరాబాదు లోని జీ ఎచ్ ఎం సి ప్రధాన కార్యాల యంలో





మంగళ వారం నాడు జరిగిన జీ ఎచ్ ఎం సి కౌన్సిల్ మీటింగ్ లో పటాన్ చెరు డివిజన్ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ మాట్లాడుతూ డివిజన్ పరిధి లోని స్థానిక సమస్యలను మేయర్ కి వివరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కౌన్సిల్ మీటింగ్ లో 113వ డివిజన్, పటాన్ చెరు పరిధిలోని స్థానిక కాలనీలలో ఉన్న పలు సమస్యలను మేయర్ దృష్టికి తీసుకు వెళ్లారు. పటాన్ చెరు డివిజన్ ఇంతకు మునుపు చిన్నగా ఉండేదని, కానీ ఇప్పుడు పదుల సంఖ్యలో నూతన కాలనీలు వెలిసాయని, కొత్తగా వెలిసిన కాలనీలు,




అపార్ట్మెంట్లు, నూతన వెంచర్ల తో కలిపి నేడు పటాన్ చెరు డివిజన్ బహుగా విస్తరించిందని తెలిపారు. అయితే పెరిగిన కాలనీలు, జనాభాకు సరిపడా జిహెచ్ఎంసి పారిశుధ్య సిబ్బంది లేరని దానివల్ల కాలనీ లలో చెత్త తొలగింపు, మురికి కాలువల పూడిక తీతలు లాంటి పారిశుధ్య పనులు సరిగా జరగడం లేదని కార్పొరేటర్ మేయర్ కి తెలియజేశారు. ఈ సమస్యను అధిగమించ డానికి సిబ్బంది కొరతను తీర్చాలని నూతన సిబ్బందిని నియమించాలని మేయర్ ని ఆయన కోరారు ఇంతకు మునుపు కాలనీల లోని రోడ్లలో స్వీపింగ్ మెషిన్లు తిరుగుతూ రోడ్లు ఊడ్చేవని, కానీ ఇప్పుడు మిషన్లు బంద్ అవడం జరిగిందని, మన హైదరాబాద్ జీ ఎచ్ ఎం సి అతి పెద్ద అభివృద్ధి చెందిన ప్రాంతమని టాక్స్ ల రూపంలో భారీ మొత్తంలో ప్రభుత్వానికి ఆదాయం అందుతున్నప్పటికీ డివిజన్ లో అభివృద్ధి కొరకు, కనీసం మౌలిక సదుపాయాల కొరతను తీర్చేందుకు ఎందుకని ఆ సొమ్మును ఉపయోగించడం లేదని కార్పొరేటర్ మెట్టు కుమార్ మేయర్ ని ప్రశ్నించారు. అస్సాం లాంటి అతి చిన్న రాష్ట్రం సైతం అత్యున్నతమైన సిస్టంఫాలో అవుతూ రోడ్లను అతి పరిశుభ్రంగా ఉంచుకుంటున్నారని, కానీ వేల కోట్లలో ఆదాయం పొందుతున్న జిహెచ్ఎంసి మాత్రం పారిశుధ్య కార్మికుల కొరతను, ప్రజా ప్రయోజనాలకు అవసరమైన మిషనరీ ని కొనుగోలు చేసే స్థితిలో ఎందుకు లేదని ప్రశ్నించారు.

# గీతంలో మోహినియాట్టం పరిచయం

**పటాన్ చెరు, నవంబర్ 25 (సిరి న్యూస్)** గీతం యూనివర్సిటీ లో మంగళ వారం నాడు మోహిని యాట్టం పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ప్రపంచ నలుమూలల నుంచి వర్చువల్ గా 50 మంది అధ్యాపకులు, పరిశోధకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. హైదరాబాదు లోని గీతం స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎస్ హెచ్ఎస్) మంగళవారం 'మోహినియాట్టం: ఎ రీడర్, 1&2 ప్రతులను' పరిచయం చేయడానికి వర్చువల్ కార్యక్రమాన్ని నిర్వహించింది. ప్రపంచ నలుమూలల ఉన్న ప్రఖ్యాత ప్రొఫెసర్లు, పరిశోధకులు దాదాపు 50 మంది ఇందులో పాల్గొన్నారు. జీఎస్ హెచ్ఎస్ లోని లలిత, ప్రదర్శన కళల విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ మైథిలి మరాట్, ఐఐటీ భువనేశ్వర్ లోని మానవతావాద అధ్యయన విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కావ్య కృష్ణ ఈ పుస్తకానికి సంపాదకీయం వహించారు. తొలుత, జీఎస్ హెచ్ఎస్ డైరెక్టర్ డాక్టర్ శామ్యూల్ తరు, నృత్య పరిశోధన యొక్క పరిధిని సాంకేతికత, సౌందర్య శాస్త్రం దాటి విస్తృతం చేయవలసిన అవసరాన్ని నొక్కి చెప్పారు. జాతీయవాదం, వలస వాదానంతర, ఇతర సామాజికరాజకీయ చట్రాలతో దానిని అన్వేషించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా పది మంది ప్రముఖ ప్యానలిస్టులు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. నృత్య పరిశోధనకు అభివృద్ధి చెందుతున్న విధానాల గురించి, సమకాలీన అజెండాల ద్వారా గతం యొక్క దృక్పథాలు ఎలా రూపొందించ బడుతున్నాయో కొలంబియా విశ్వవిద్యాలయం లోని బర్నార్డ్ కళాశాల ప్రొఫెసర్ ఉత్తర ఆశా వివరించారు. మోహిని యాట్టంలో తన పరిశోధన ఆధారిత దేశీ కచేరీ నుంచి అంతర్దృష్టులను సీనియర్ గురు నిర్మలా పనిక్కర్ పంచుకున్నారు. మోహిని యాట్టం సంగీత సంప్రదాయాల అన్వేషణ ను కళాకారిణి, పండితురాలు డాక్టర్ దీప్తి ఓం చేరి వివరించారు. తన అమ్మమ్మ వారసత్వాన్ని, ప్రపంచ వ్యాప్తంగా నృత్య రూపాన్ని విస్తరించడానికి చేసిన ప్రయత్నాలను మూడవ తరం కళాకారిణి స్మిత రాజన్ విశదీకరించారు. కేరళ నుంచి కోల్ కతా వరకు మోహిని యాట్టం ప్రయాణం, దాని సాంస్కృతిక పెరుగుదల గురించి ఫుల్ బ్రైట్ స్కాలర్ డాక్టర్ ప్రియదర్శిని ఘోష్ చర్చించారు. ఇతర వక్తలలో డాక్టర్ అనిషా రాజేష్ (హ్యూస్టన్), డాక్టర్ శ్వేత మంగళత్ (కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ ప్రెస్, యూకే), డాక్టర్ కె.అమిత్ (కేరళ కౌన్సిల్ ఫర్ హిస్టారికల్ రీసెర్చ్), డాక్టర్ అశ్వతి రాజన్ (రాజగిరి కళాశాల) ఉన్నారు. ఈ కార్యక్రమ నిర్వహణపై పలువురు తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమం అంతర్దృష్టితో కూడిన స్ఫూర్తిదాయక మైనదిగా మమతా వి. కుమార్ అభివర్ణించారు. మోహిని యాట్టం యొక్క విస్తృతమైన ,సమగ్ర అవగాహనను ఈ కార్యక్రమం ప్రదర్శించిందని మాళవిక అజికు మార్ ప్రశంసించారు. సవరించిన సంపుటాలు భారతీయ నృత్య పరిశోధనలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తాయి. ఇది మోహిని యాట్టంపై తొలిసారిగా సమగ్ర అవగాహనను కల్పిస్తోంది. ముఖచిత్రాన్ని బాల కళాకారిణి అవంతిక అనూప్ రూపొందించగా, అవి ఒక ప్రత్యేకమైన, వ్యక్తిగత స్పర్శను ఈ ప్రచురణలకు జోడించాయి.









# గిరిజన మహిళకు కార్ లోన్

### లక్ష్మీ బాయికి కారు తాళాలు అందజేసిన ఎంపీ

**జహీరాబాద్, సిరి న్యూస్ ః** డి ఆర్ డి ఏ, సెట్విన్ శిక్షణ కేంద్రం సంయుక్తంగా నిర్వహించిన శిక్షణ తరగతుల్లో శిక్షణ పొందిన గిరిజన మహిళకు ఉపాధి కోసం మంజూరైన కారు తాళాలను జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షట్కార్ అందజేశారు. మంగళవారం జహీరాబాద్ లోని ఎస్వీ ఫంక్షన్ హాల్ లో డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలు అందించిన సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. జహీరాబాద్ మండలం శేఖపూర్ గ్రామ పరిధిలోని జమాలా తండాకు చెందిన మెగావత్ లక్ష్మీ బాయి డి ఆర్ డి ఎనిర్వహించిన శిక్షణ కేంద్రంలో డ్రైవింగ్ శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా ఆమెకు ఉపాధి కోసం ట్రైబల్ వెల్ఫేర్ ట్రైకర్ పథకం కింద కారు కోసం ఐదు లక్షల సబ్సిడీ మంజూరు అయింది. సబ్సిడీ పోను మిగిలిన కారుకు సంబంధించిన సొమ్మును కెనరా బ్యాంకు మంజూరు చేసింది. అలా మంజూరైన కారు తాళాలను జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కర్ ఆమెకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు నిజమైన లబ్దిదారుల వరకూ చేరి, వారి జీవనోపాధి మెరుగు పడటం ఎంతో సంతృప్తి కలిగిస్తుందన్నారు. మహిళలు నైపుణ్యాభివృద్ధి పెంపొందించుకొని ఆర్థిక స్వావలంబన పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి

### సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె హైమావతి

**గజ్వేల్ నవంబర్ 25(సిరి న్యూస్)** మహిళా ఉన్నతి తెలంగాణ ప్రగతి లో భాగంగా వడ్డీలేని రుణాలను జిల్లా కలెక్టర్ కె. హైమావతి నియోజకవర్గం 6 మండలాలకు గాను 3718 స్వయం సహాయక సంఘాలకు 3 కోట్ల 99 లక్షలు వడ్డీలేని రుణాలను గజ్వేల్ ఐఓసి భవనం లో స్వయం సహాయక సంఘాలకు పంపిణీచేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ చీరలు ధరించి వచ్చిన మహిళలను చూస్తుంటే ఆనందంగ ఉందన్నారు .రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు ఆరు గ్యారంటీలను విజయవంతంగా అమలు చేయడం జరుగుతుందని.జిల్లాలో స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాలు డిసెంబర్ 2023 నుండి ఆగస్టు 2024 వరకు 28 కోట్ల 97 లక్షలు వడ్డీలేని రుణాల పంపిణీ, సెప్టెంబర్ 2024 నుండి సెప్టెంబర్ 20 25 వరకు 15 కోట్ల 59 లక్షల వడ్డీలేని రుణాల మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.జిల్లాలో 199624 ఇందిరమ్మ చీరల పంపిణీ చేశామన్నారు జిల్లాలో రేషన్ కార్డు సంబంధించి 26721 కొత్త రేషన్ కార్డులు 74386 సభ్యుల చేర్చడం జరిగిందని 446.32 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఇందిరమ్మ ఇళ్లు 11201 ఇండ్లకు 9090 ఇండ్లకు 129 కోట్ల 63 లక్షలు లబ్ధిదారులకు అకౌంట్ లో జమచేసామన్నారు జిల్లాలో మహాలక్ష్మి 179791 గ్యాస్ కనెక్షన్ వారికి 22 కోట్ల 83 లక్షలు గ్యాస్ సబ్సిడీ అందజేశమని జిల్లాలో గృహ జ్యోతి పథకం లో 200 యూనిట్లు ఉచిత విద్యుత్ గాను 206125 గృహాలకు 97కోట్ల 97 లక్షలు ప్రభుత్వం అందజేసింది.జిల్లాలో రైతు భరోసా లో 320379 రైతుల ఖాతాల్లో 355 కోట్ల 68 లక్షలు రైతుల అకౌంట్లో జమ చేశాం.జిల్లాలో ఉచిత బస్సు సౌకర్యం 7కోట్ల 20 లక్షల మంది మహిళలు ప్రయాణించిన వారికి గాను 240కోట్ల 87 లక్షలు ప్రభుత్వం భరించిందనిప్రభుత్వ ఇచ్చిన గ్యారెంటీలు అందరూ లబ్ది పొంది



భవిష్యత్తు లో ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుంటూ ఒక ఎంటర్ ప్రైజెస్ కింద అభివృధి చెందాలని తెలిపారు..ఈ కార్యక్రమంలో ఆర్డీఓ చంద్రకళ, అడిషనల్ డిఆర్డిఓ సుధీర్, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షులు రేణుక, మండల సమాఖ్య అధ్యక్షులు, పలు మార్కెట్ కమిటీ చైర్మన్లు పాల్గొన్నారు

# సాధ్యం కానీ రిజర్వేషన్లతో బీసీలను మోసం చేసిన కాంగ్రెస్

### గజ్వేల్ నియోజకవర బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి



**గజ్వేల్ నవంబర్ 25 (సిరి న్యూస్)** గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ రేవంత్ రెడ్డి అధికారంలోకి రాకముందు కామారెడ్డి బిసీ డిక్లరేషన్ సభలో ఇచ్చిన వాగ్దానన్ని మరిచి బిసి రిజర్వేషన్లు అమలు చేయకుండా సర్పంచ్ ఎన్నికలకు వెళ్లడం తెలంగాణ బీసీ ప్రజలను మోసం చేయడమేనని రేవంత్ రెడ్డి బీసీ ప్రజలతో చెలగాటమాడుతున్నారని రాబోయే రోజులలో బీసీలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నమ్మరని తెలిపారు భారత దేశంలో ఒక్క తెలంగాణ రాష్ట్రంలో బతుకమ్మ పండుగ జరుపుతారని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రెండు సంవత్సరాల కాలంలో బతుకమ్మ చీరలను పంపిణీ చేయలేదని కేవలం సర్పంచ్ ఎన్నికల లో ఓట్ల కోసమే నామమాత్రంగా ఇందిరమ్మ చీరల పంపిణీ చేస్తున్నారని అది కూడా పూర్తిగా చేయడం లేదని ఒక్క గ్రామంలో 1000 మంది మహిళలు ఉంటే కేవలం 300 మంది మహిళలకు మాత్రమే బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తూ మిగితా 700 మంది మహిళలకు 70% మంది మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేయకపోవడం చాలా దారుణం అన్నారు గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో 18 సంవత్సరాల నుంచి పండు ముసలామె వరకు పార్టీలకతీతంగా అధికారులతో బతుకమ్మ చీరలను పంపిణీ చేపించిన ఘనత కేసిఆర్ దని గుర్తుచేసారు. కళ్యాణ లక్ష్మి తులం బంగారం ఇవ్వడంలో మోసం, చదువుకున్న విద్యార్థినిలకు స్కూటీల పంపిణీల మోసం, ప్రతీ మహిళకు 2500 రూపాయలు ఇవ్వడంలో, వృద్ధులకు 4000 పెన్షన్ను ఇవ్వడంలో, ఆటో డ్రైవర్లకు, కూలి రైతులకు 12 వేల రూపాయలు ఇవ్వడంలో, కౌలు రైతులకు రైతు భరోసా ఇవ్వడంలో, రైతులకు 24 గంటల కరెంటు, మద్దతు ధర కల్పించడంలో మోసం, నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయడంలో ,రైతులకు బోనస్ ఇవ్వడంలో ఇలా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రజలందరిని మోసం చేస్తూ పాలన సాగిస్తున్నదని తెలిపారు కార్యక్రమంలో గజ్వేల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు బెండ మధు, మాజీ జెడ్పీటిసి పంగా మల్లేశం, మాజీ ఎంపీపీ అమరావతి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు చంద్రమోహన్ రెడ్డి, సర్పంచులు దయాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పీటిసి బొల్లారం ఎల్లయ్య, వైస్ ఎంపీపీ కృష్ణ గౌడ్,మాజీ ఎంపీటీసీలు స్వామి, ఆంజనేయులు, అశోక్, నాయకులు మద్దిరాజిరెడ్డి రఘుపతి రెడ్డి,ఉమర్,అహ్మద్ తదితరులున్నారు.



# మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ

**ఝరాసంగం నవంబర్ 25 సిరి న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం ముఖ్యమంత్రి రేవంతన్న కానుక రూపంలో స్వయం సహాయ సంఘాల మహిళలకు ఇచ్చే ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ నీ మండల పరిధిలోని దేవరంపల్లి గ్రామంలో మాజీ కేతకి ఆలయ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పటోళ్ల మల్లన్న పాటిల్ గ్రామంలోని స్వయం సహాయ సంఘాల మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్లోళ్ల శివకుమార్ పాటిల్, గ్రామస్తులు మహిళా సంఘాల సభ్యులు, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# నూతన మద్యం దుకాణ స్థలాలపై చర్యలు తీసుకోవాలి

### గజ్వేల్ బీజేపీ నాయకులు

**గజ్వేల్ నవంబర్ 25(సిరి న్యూస్)** గజ్వేల్ పట్టణంలోని సంగాపూర్ రోడ్ లో సంతోషిమాత దేవాలయం, ఐఓసీ సముదాయం, బాలికల ఎడ్యుకేషనల్ హబ్ ఉన్నాయని ప్రజలు ఉదయం, సాయంత్రం వాకింగ్ చేసుకునే గ్రౌండ్ కలదు ఇట్టి గ్రౌండ్ ఎదురుగానే వైన్స్ నిర్మాణం జరుగుతుంది గతంలో పిడిచేడు రోడ్ లో జననివాసాల మధ్య వైన్స్ ఉండడం వలన అక్కడ మందు తాగి విచక్షణ కోల్పోయి చత్రపతి శివాజీ విగ్రహం వద్ద మూత్ర విసర్జన చేయడం వల్ల గజ్వేల్ లో చాలావరకు గొడవలు జరిగాయి దేవాలయం 'కు నిత్యం మహిళలు వస్తుంటారు ప్రజల శ్రేయస్సు పై దృష్టి పెట్టి నిర్మాణంలో ఉన్న వైన్స్ ను మరొక ప్రదేశంలో మార్చగలరని సిద్దిపేట కమిషనర్ విజయ్ కుమార్ కు వినతిపత్రం ఇవ్వడం ఈ కార్యక్రమంలో కమ్మరి శ్రీను, దేవులపల్లి మనోహర్ యాదవ్, వెంకట్ రెడ్డి, సురేష్, శివకుమార్, నాయిని సందీప్, బార్ అరవింద్, మంకిడి స్వామి తదితరులు పాల్గొన్నారు



# మహంకాళి దేవాలయం భూమి పూజ

## పాల్గొన్న మాజీ చైర్మన్ తుమ్మలి పాండురంగారెడ్డి



**అమీన్ పూర్, నవంబర్ 25, (సిరిన్యూస్)** మున్సిపల్ పరిధిలోని అమీన్ పూర్ గ్రామంలో శ్రీ మహాకాళి అమ్మవారి దేవాలయం భూమి పూజ కార్యక్రమంలో అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవాలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలు అని, అధర్మం పాపకర్మాల నుండి మనుషులను సన్మార్గంలో నడిపే ఏకైక మార్గం దైవ చింతన అని అలాంటి దైవభక్తిని ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలని కోరారు, దేవాలయాల అభివృద్ధికి తన వంతు కృషి ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కృష్ణ, కల్పన ఉపేందర్ రెడ్డి, కొల్లూరు చంద్రకళ గోపాల్, మంజుల, ప్రమోద్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు తలారి రాములు, సీనియర్ నాయకులు కొల్లూరు యాదగిరి, నల్ల సత్యనారాయణ రెడ్డి, నల్ల రవీందర్ రెడ్డి, రాములు, సుప్రజ ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# దీక్షా దివస్‌ను విజయవంతం చేయాలి

- **పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో హాజరు కావాలి.**
- **మాజీ డిప్యూటీ స్పీకర్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎం. పద్మా దేవేందర్ రెడ్డి.**




**మెదక్ ప్రతినిధి:నవంబర్ 25(సిరి న్యూస్)** ఈ నెల 29న నిర్వహించనున్న దీక్ష దివస్‌ను విజయవంతం చేయాలని మాజీ డిప్యూటీ స్పీకర్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎం పద్మాదేవేందర్ రెడ్డి పార్టీ శ్రేణులు, ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళవారం మెదక్ జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ శేరి. సుభాష్ రెడ్డి, నియోజవర్గ ఇంచార్జి కంఠారెడ్డి. తిరుపతి రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆరేళ్ళ. మల్లికార్జున్ గౌడ్ ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ రెడ్డి ,జిల్లా ముఖ్య నేతలతో సన్నాహక సమావేశ నిర్వహించారు.దీక్ష దివస్ రోజు నిర్వహించే కార్యక్రమాల గురించి నాయకులతో కలసి చర్చించారు.ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ..తెలంగాణ చరిత్రలో నిలిచిపోయే రోజు నవంబర్ 29 అన్నారు. తెలంగాణ వచ్చుడో కేసీఆర్ సచ్చుడో అన్న నినాదమే ఉద్యమానికి ఊపిరైందన్నారు. కేసీఆర్ ఆమరణ దీక్షతోనే కేంద్రం మెడలు వంచిందన్నారు.ఆ దీక్షతోటే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు.అందుకే ఆరోజు ఎప్పటికీ గుర్తుండిపోయే రోజు అన్నారు. దీక్ష దివస్ కార్యక్రమానికి భారీ సంఖ్యలో పార్టీ శ్రేణులు తరలిరావాలని పిలుపునిచ్చారు. దీక్ష దివస్ కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించేందుకు జిల్లాలోని మాజీ చైర్మన్ లు , జెడ్పిటిసిలు,ఎంపీపీలు ,మున్సిపల్ కౌన్సిలర్ లు, మండలాల నాయకులు,మాజీ సర్పంచ్లు ఎంపీటీసీలు గ్రామ శాఖ అధ్యక్షులు, సభ్యులు కార్యకర్తలు అందరూ తప్పనిసరిగా పెద్ద ఎత్తున హాజరుకావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి,మెదక్ పిఎసిఎస్, చైర్మన్ రెడ్డి,పట్టణ కన్వీనర్ మామిళ్ళ ఆంజనేయులు,మెదక్, హవేలీఘనపూర్,శంకరంపేటఆర్ పాపన్నపేట మండల పార్టీ అధ్యక్షులు యం. అంజ గౌడ్, సిహెచ్.శ్రీనివాస్ రెడ్డి పట్లోరి. రాజు,గంగుల.విష్ణువర్దన్ రెడ్డి, పట్టణ పార్టీ కోకన్వీనర్లు లింగారెడ్డి, జుబేర్ అహ్మద్,మాజీ కౌన్సిలర్లు విశ్వం, భీమరి. కిషోర్,ఆర్కే శ్రీనివాస్,మాయ. మల్లేశం, నార్సింగ్ మాజీ వైస్ ఎంపీపీ. సుజాత శంకర్ పాల్గొన్నారు.








# అన్ని పంచాయతీల్లో జెండా ఎగరవేస్తాం

## టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

**కొండాపూర్, నవంబర్ 25:(సిరి న్యూస్)** సంగారెడ్డి నియోజకవర్గంలోని అన్ని గ్రామ పంచాయతీలలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేస్తామని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. మంగళవారం కొండాపూర్ మండలంలో ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో లో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో జిఐఐసీ చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి తో కలిసి ఆయన సర్పంచ్ ఎన్నికలపై దిశా నిర్దేశం చేశారు. అధికారంలో లేనప్పుడు కష్ట కాలంలో ఎవరైతే కాంగ్రెస్ కండువా కప్పుకొని తిరిగారో, డబ్బులు లేకున్నా వారిని సర్పంచ్ అభ్యర్థిగా నిలబెట్టి గెలిపించుకోవాలని సూచించారు. స్థానిక సంస్థ ఎన్నికల్లో పార్టీ విధేయులకే ప్రాధాన్యత ఇస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఉంటూ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి ఓటమికి ప్రయత్నం చేసే వారిని సహించబోమని జగ్గారెడ్డి హెచ్చరించారు. కార్యక్రమంలో టీజీఐసీ చైర్మన్ నిర్మలారెడ్డి, సి డి సి చైర్మన్ రామ్ రెడ్డి, మా కమిటీ చైర్మన్ ప్రభు, రాంచందర్ నాయక్, గొల్లపల్లి పిఎసిఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలతో కలిసి నిరసన

## పాల్గొన్న కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి

**అమీన్ పూర్ నవంబర్ 25 (సిరిన్యూస్)**జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం లో జీహెచ్ఎంసీ కౌన్సిల్ సమావేశం ప్రారంభించేందుకు ముందు బీఆర్ఎస్ పార్టీ జీహెచ్ఎంసీ కార్పొరేటర్లు, నగర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్ ట్రాన్స్‌ఫర్మేషన్ పాలసీపై నిరసన వ్యక్తం చేసిన భారతి నగర్ 111డివిజన్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ సర్కారు తెచ్చిన ఈ పాలసీ పేరుతో అవుటర్ రింగ్ రోడ్ పరిసరాల్లోని వేల ఎకరాలను సబ్ రిజిస్ట్రార్ విలువలో కేవలం 30 శాతానికి కొందరికి ధారాదత్తం చేయాలనే యత్నాన్ని విరమించుకోవాలని బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధుల ఖండించారు. ప్రభుత్వం చేస్తున్న భూ విధానాలు ప్రజాహితం కాదని, రాష్ట్ర ఆస్తులను అమ్మకాలకు పెట్టే కుట్రలను బహిర్గతం చేస్తూ నిరసనలో ధ్వజమెత్తారు. ప్రజా సమస్యలను, ప్రజాస్వామ్య ప్రక్రియలను పక్కన పెట్టి, అసెంబ్లీలో చర్చించకుండ తీసుకొస్తున్న ఈ భూ విధానాలు రాష్ట్ర భవిష్యత్తుకు ప్రమాదకరమని వారు పేర్కొన్నారు. ప్రజల భూములు, ప్రజల ఆస్తులు కొన్ని కుటుంబాల ప్రయోజనాల కోసం అమ్ముకునే విధానాలను వెంటనే వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.



# చీరల పంపిణీ ఎన్నికల స్టంటే..

- ఇస్తామన్న తులం బంగారం మాట ఎటుపాయే
- జిల్లా బీఆర్ఎస్ పార్టీ యువత కార్యదర్శి నాయికోటీ భాస్కర్



**టేక్మాల్ నవంబర్ 25: సిరి న్యూస్ :** పంచాయతీ ఎన్నికల దృష్ట్యా ప్రభుత్వం మహిళలకు చీరల పంపిణీకి శ్రీకారం చుట్టిందని బీఆర్ఎస్ పార్టీ జిల్లా యువత కార్యదర్శి నాయికోటీ భాస్కర్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించారు. ఈసందర్భంగా మంగళవారం మెదక్ జిల్లా టేక్మాల్ మండల కేంద్రంలో పత్రిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ. గ్రామీణ ప్రాంతాల్లోని చీరలు పంపిణీ చేస్తున్నారని, పట్టణ ప్రాంతాలలో ఎన్నికలు లేనందున ఈ ప్రాంతాల్లో మహిళలకు మొండి చేయి చూపుతున్నారని అన్నారు. ప్రస్తుతము ఏ పండుగలు లేవని కేవలం పంచాయతీ ఎన్నికల ఓట్ల కోసం ప్రజల ను మోసం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన హామీలలో అనేకం అమలు చేయకుండా ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తున్నారన్నారు. మహిళల మీద గౌరవం ఉంటే గతంలో హామీ ఇచ్చిన మహాలక్ష్మి పథకం కింద నెలకు రూ.2500 చెల్లించాలని ఆయన కాంగ్రెస్ ప్రభుత్వాని డిమాండ్ చేశారు. అనేక నెలలుగా గ్యాస్ సబ్సిడీ కూడా రావడం లేదన్నారు. పెదిటీ ఆడపిల్ల కు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలలో భాగంగా తులం బంగారం ఇస్తామన్నమాట ఏమాయే. ఈ విషయం కాంగ్రెస్ సర్కార్ నోరు ఎత్తడం లేదని అన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను మోసం చేయడం సరికాదన్నారు. మీరు ఎన్ని జిమ్మిక్కులు చేసినా రాబోవు స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికలలో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నమ్మరని ప్రభుత్వం పై ఈ సందర్భంగా ఆయన మండిపడ్డారు.



# ఇందిరమ్మ చీరల పంపిణీ

- కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు శ్రీనివాస్

**చేగుంట, నవంబర్ 25 (సిరి న్యూస్) :** చేగుంట మండలంలోని అనంతసాగర్ గ్రామపంచాయతీ కార్యాలయ పంచాయతీ సెక్రటరీ ఆధ్వర్యంలో మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ మహిళలకు ఇందిరమ్మ చీరలను అందించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మసాయిపెట్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. గ్రామ స్థాయిలో మహిళల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రతి లబ్దిదారుకు చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందాలని, స్వయం సహాయక సంఘాల ద్వారా మరింత శక్తివంతంగా నిలవాలనే లక్ష్యంతో ఇలాంటి పంపిణీ కార్యక్రమాలు కొనసాగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వివో, విఓఏలు, గ్రామ పెద్దలు, మహిళా సంఘాలు, నాయకులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికలకు సన్నద్ధం

- పకడ్బందీగా స్థానిక ఎన్నికలు నిర్వహించాలి
- ప్రశాంత వాతావరణంలో స్థానిక ఎన్నికలు నిర్వహించాలి
- అధికారులకు సెలవులు రద్దు
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్, నవంబర్ 25(సిరిన్యూస్)** పకడ్బందీగా ప్రశాంత వాతావరణం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులు ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ మెదక్ జిల్లా లో పకడ్బందీగా, ప్రశాంత వాతావరణం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేలా అన్ని విధాలుగా సన్నద్ధం కావాలని కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు. మంగళవారం స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి డీ.ఎల్.పీ.ఓలు, ఎం.పీ.డీ.ఓలు, ఎం.పీ.ఓలతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎన్నికల సన్నద్ధతపై సమీక్ష నిర్వహించారు.పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసుకోవాలని సూచించారు. నియమ, నిబంధనలపై పూర్తి అవగాహనను ఏర్పర్చుకోవాలని, ఎలాంటి వివాదాలు, తప్పిదాలకు తావులేకుండా నిబంధలను తు.చ తప్పకుండా పాటిస్తూ ఎన్నికల విధులను జాగ్రత్తగా నిర్వర్తించాలని హితవు పలికారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో అధికారులు, సిబ్బంది క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉంటుందని, పరస్పరం సమన్వయంతో పని చేస్తూ ప్రశాంత వాతావరణంలో సాఫీగా ఎన్నికలు జరిగేలా కృషి చేయాలని హితవు పలికారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు.అధికారులకు సెలవులు రద్దు చేస్తున్నట్లు తెలిపారు. ఏ దశలోనూ అలసత్వానికి తావు ఇవ్వకూడదని, ఎన్నికల ప్రక్రియ ముగిసేంత వరకు అనుక్షణం జాగరూకతతో వ్యవహరించాలని సూచించారు. నిఘా బృందాలను నియమించి, పకడ్బందీగా కోడ్ అమలు జరిగేలా పర్యవేక్షణ చేయాలని అన్నారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని పూర్తి స్థాయిలో నియమిస్తూ, ఎన్నికల విధుల పట్ల పరిపూర్ణ అవగాహన కల్పించేలా శిక్షణ తరగతులను ఇప్పటికే నిర్వహించడం జరిగిందన్నారు. బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల సామాగ్రిని జాగ్రత్తగా సరి చూసుకోవాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, ఎక్కడైనా సదుపాయాలు లేకపోతే యుద్ధప్రాతిపదికన సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని సూచించారు. తాగునీరు, టాయిలెట్స్, ఫర్నీచర్, విద్యుత్, లైటింగ్ వంటి వసతులు ఉండేలా చూసుకోవాలని అన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలను అనుసరిస్తూ నామినేషన్లు స్వీకరించాల్సి ఉంటుందని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు అనువుగా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ, పోలింగ్, కౌంటింగ్ తదితర అన్ని ప్రక్రియలను రాష్ట్ర ఎన్నికల కమిషన్ నియమ, నిబంధనలకు అనుగుణంగా పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు. ఎన్నికల నిర్వహణతో ముడిపడిన అంశాలపై, నియమావళి ఉల్లంఘనలపై వచ్చే ఫిర్యాదులను గడువు లోపు పరిష్కరించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ నగేష్, జెడ్పీ సీ.ఈ.ఓ ఎల్లయ్య, జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, నోడల్ అధికారులు, డీ.ఎల్.పీ.ఓలు తదితరులు పాల్గొన్నారు.

# టేక్మాల్ ఎస్సైగా అరవింద్ కుమార్



**టేక్మాల్ నవంబర్ 25 (సిరి న్యూస్) :** టేక్మాల్ ఎస్సైగా అరవింద్ కుమార్ మంగళవారం నూతనంగా బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు టేక్మాల్ లో పని చేసిన ఎస్సై రాజేష్ అవినీతి నిరోధశాఖకు చిక్కడంతో అరెస్ట్ అయి ఆయన జైలు పాయలైన విషయం తెలిసిందే. స్థానిక పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో రామాయంపేటలో నుండి ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో సమిష్టి కృషి అవసరమని మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు, ప్రజా సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు శాంతి భద్రతల విషయంలో సహకరించాలని ఆయన కోరారు.

# సంగీతంతో విద్యార్థులకు ఎంతో ప్రయోజనం

- జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సత్తయ్య

అల్లాదుర్గం, సిరి న్యూస్ (నవంబర్ 25) : సంగీతం వినడం, పాడడం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సత్తయ్య అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం హిందుస్తానీ క్లాసికల్ న్యూస్ వేణు గానం ద్వారా ఆలపించి విద్యార్థులకు సంగీతంపై మెలుకువలు నేర్పించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంగీతం వినోద సాధనమే కాకుండా చాలా లోతైన సామాజిక ప్రభావాన్ని చూపుతుందని తెలిపారు. సంగీతం వినడం వల్ల మానసిక ప్రశాంతత, శరీరక ఆరోగ్యం పై ప్రభావం చూపుతుందని దీని ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్య పొందేందుకు ప్రయోజనం ఉంటుందన్నారు. ఇది ఒత్తిడిని తగ్గించడమే కాకుండా డిప్రెషన్ నుండి ఉపశమనం పొందడంలో కూడా సహాయపడుతుందని, మానసిక స్థితిని మెరుగుపరిచి, అలసట తగ్గిస్తుందని పేర్కొన్నారు సంగీతంలో అనేక రకాలు ఉన్న వయసుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరు సంగీతాన్ని వినడానికి ఇష్టపడతారని, విద్యార్థులు సంగీతం పట్ల అభిరుచిని ఏర్పరచుకొని మెరుగైన ఫలితాలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శ్యామ్ రావు, నరసింహారెడ్డి, శివ కుమార్, తో పాటు విద్యార్థులు తదితరులున్నారు.





# యువకుడు ఆత్మహత్య

**చేగుంట నవంబర్ 25 (సిరి న్యూస్) :** తల్లి దండ్రులు మందలించడంతో ఆత్మహత్య చేసుకున్న ఘటన చేగుంట మండల పరిధిలోని ఇబ్రహీంపూర్ గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన జస్వంత్ (17) తన తల్లి మందలించడంతో తీవ్రంగా మనస్తాపం చెంది, ఇంటిలో ఫ్యాన్ కి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు,. సమాచారం తెలుసుకున్న చేగుంట ఎస్ ఐ చైతన్య కుమార్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించి మృతదేహాన్ని తూప్రాన్ ఏరియా హాస్పిటల్ కి తరలించారు. జస్వంత్ మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి

# పల్లెల్లో మొదలైన స్థానిక సంస్థల ఎన్నికల వేడి

**వెల్దుర్తి నవంబర్ 25, (సిరి న్యూస్ ):** తెలంగాణ రాష్ట్ర రాజకీయాలు ప్రస్తుతం ఉద్రిక్త ఉత్కంఠ నింపుకున్నాయి ఓట్ల పండుగ హడావుడి పల్లెల్లో నిశ్శబ్దంగా ఓపెన్ రాజకీయ యుద్ధం రాజుకుంటుంది. మునుపెన్నడూ లేని విధంగా, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వ యంత్రాంగం వేగం పెంచింది రిజర్వేషన్లు రానే వచ్చాయి ఎలక్షన్ షెడ్యూల్ కూడా విడుదల అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో మొదలైన ఈ పవర్ ప్లాంట్ నియోజకవర్గంలోని అన్ని పల్లెల్లోకి విస్తరిస్తుంది. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రధాన ప్రతిపక్షం బిజెపి అధికారాన్ని కోల్పోయిన బిఆర్ఎస్ మూడు పార్టీలోనూ సర్పంచ్ అభ్యర్థుల కేటాయింపు కోసం జరుగుతున్న అంతర్గత కుమ్ములాటలు అత్యున్నత స్థాయికి చేరాయి. రిజర్వేషన్ల గ్రూప్ రాజకీయాలు భారీ నిధుల వినియోగం త్రిముఖ దాడిలో నే స్థానికలు ఎన్నికల ఫలితాలు దాగి ఉన్నాయనేది నిర్వివాదాంశం. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు యంత్రాంగం అసాధారణ వేగాన్ని ప్రదర్శిస్తుంది. ఓటర్ల జాబితాలు పోలింగ్ కేంద్రాల గుర్తింపు పూర్తయ్యాయి. అయితే బీసీ రిజర్వేషన్లు జీవో అమలు ఇప్పుడు కాంగ్రెస్ నేతలను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఉన్నతాధికారుల ఆమోదం కోసం ఫైలు కదులుతున్నాయి హడావుడిగా రిటర్నింగ్ అధికారులకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ ప్రక్రియను చూస్తుంటే ఏ క్షణంలోనైనా నోటిఫికేషన్ విడుదల కావచ్చని సంకేతాలు బలపడుతున్నాయి. కీలకంగా రిజర్వేషన్లు సర్పంచ్ స్థానాల రిజర్వేషన్ల వచ్చే మార్పులు అనేకమంది మాజీ ప్రజాప్రతినిధుల రాజకీయ భవిష్యత్తును ప్రశ్నార్థకం చేయనున్నాయి. ఈ రిజర్వేషన్ల కు సంబంధించి జీవో వచ్చిన వెంటనే పార్టీలు తమ బలమైన అభ్యర్థులను రంగంలోకి దింపి పవర్ ప్లాన్ను అమలు చేయవచ్చు. ఇస్తామన్న గ్యారంటీలు పూర్తిగా నెరవేర్చకపోవడంపై అధికార కాంగ్రెస్కు ఇది ఒక సవాల్లాంటిది ఇది పార్టీలోనూ అంతర్గత రాజకీయాలు నడుస్తుంది. తీవ్రమైన స్థానిక




ఎన్నికల వేడిని మరింత పెంచుతున్నాయి. నర్సాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకులు రెండు వర్గాలుగా ఉంటున్నారు అని అన్ని మండలాల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. ఒకవైపు గతంలో పార్టీకి పని చేసిన సీనియర్ నేతలు మాజీ నాయకులు మరోవైపు వేరే పార్టీ నుంచి వచ్చిన నాయకులు వర్గాలుగా విడిపోయారు. తమ అనుచరులను సర్పంచ్ అభ్యర్థులు గా ప్రకటించాలని నేతలు పోటీ పడుతున్నారు. ఈ గ్రూప్ తగాదాల వల్ల పార్టీ ఓట్లు చీలిపోయే ప్రమాదం స్పష్టంగా కనిపిస్తుంది. రాష్ట్రంలో అధికారంలో ఉన్న ఉత్సాహంతో కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల్లో పట్టు పెంచుకోవాలని చూస్తుంది. ఇక్కడ కూడా వర్గాలకు మధ్య టికెట్లు కేటాయింపు విషయంలో అంతర్గత విభేదాలు తలెత్తాయి. అధికార పార్టీలోనే వర్గ పోరు ఉంటే విజయం కష్టమన్న అభిప్రాయం పల్లె ప్రజల్లో కలుగుతుంది. స్థానిక సంస్థల ఎన్నికలు రాబోయే శాసనసభ ఉప ఎన్నికలు, సార్వత్రిక ఎన్నికలకు సెమీ ఫైనల్స్ గా పార్టీలు భావిస్తున్నాయి. అందుకే గ్రూప్ రాజకీయాల నియంత్రణ కోసం అధిష్టానం బలమైన సమన్వయ కమిటీ లోను రంగంలోకి దింపింది గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత ప్రతిపక్షానికి మారిన బిఆర్ఎస్ స్థానిక సంస్థల ఎన్నికలను ఉపయోగించుకొని ప్రజలకు చేరువ చేరుకోవాలని చూస్తున్నారు. నియోజకవర్గంలో గతంలో కూడా కష్టపడి బి ఆర్ ఎస్ అభ్యర్థి సునీతారెడ్డిని గెలిపించుకున్న నాయకులు ఈ మధ్యకాలంలో ఉన్న వ్యతిరేకత తను తగ్గించుకోవడానికి బిఆర్ఎస్ అధిష్టానం స్థానిక ఎన్నికల్లో చాలాచోట్ల కొత్త ముఖాలను రంగంలోకి దించే యోచనలో ఉంది. పల్లెల్లో ఇప్పటికీ బలమైన ఓటు బ్యాంకు క్యాడర్ బలం బిఆర్ఎస్కు ఉండడం వారికి కలిసి వచ్చే అంశం. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు అయినా బిఆర్ఎస్ నాయకులు స్థానిక స్థాయిలో ప్రభుత్వ వైఫల్యాలు హామీల అమలులో జాప్యం వంటి అంశాలను ప్రముఖంగా ప్రచారం చేయాలని వ్యూహరచనచేస్తు న్నారు. నిధులు అభివృద్ధి అంశాలను లేవనెత్తి ప్రజల దృష్టికి ఆకర్షించాలని చూస్తున్నారు పార్టీలకు అతీతగా గెలిచే అవకాశం ఉన్న పాత నాయకులను తిరిగి పార్టీలోకి ఆకర్షించడం ద్వారా విజయవకాశాలు పెంచుకోవాలని బిఆర్ఎస్ ప్రయత్నిస్తోంది.

### నిధుల వినియోగం

స్థానిక ఎన్నికల్లో నిధుల వినియోగం అసాధారణ స్థాయిలో పెరిగిపోయింది ఈ నిధులే రాజకీయంగా రిస్క్ పెరగడానికి కారణంగా మారుతున్నాయి అభ్యర్థులు పెడుతున్న ఖర్చు అలాగే కుల సంఘాలకు ఇచ్చే భారీ విరాళాలు ఇవన్నీ ఆశావహుల ఆర్థిక బలం ప్రదర్శిస్తాయి. గుట్టు చప్పుడుగా సాగే ఈ వ్యాపారానికి లక్షల్లో నిధులు వినియోగిస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటుకు గుణాంకాలు పెరిగినట్లే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా ఓటు కొనుగోలు రేట్లు విపరీతంగా పెరగవచ్చని భయం ఉంది. తమకు మద్దతు దక్కకపోయినా వేరే పార్టీ అభ్యర్థికి మద్దతు ఇచ్చేందుకు గ్రూప్ నేతలకు నిధులు చేరవేయడం లాంటి అనైతిక ప్రయత్నాలు జరిగే అవకాశం కూడా ఉంది. ఇక నర్సాపూర్ నియోజకవర్గం లో యువత ఓటు (18-35 ఏళ్లు) ప్రభావం ఎక్కువగా ఉంది. దీంతో యువతను ఆకర్షించేందుకు క్రీడా పోటీలు, ఇతర సామాజిక కార్యక్రమాల నిర్వహణకు సిద్ధమవుతూ వాటికోసం అడ్డగోలుగా నిధులు మళ్లిస్తున్నారు. స్థానిక సంస్థ ఎన్నికలు ఒక విధంగా ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్కు పనితీరుకు తొలి పరీక్ష లాంటిది. అదే సమయంలో బిజెపి తన బలాన్ని పెంచుకోవడానికి బి ఆర్ ఎస్ తమ పునాది నిలుపుకోవడానికి ఇదొక అవకాశం గా భావిస్తున్నాయి. రిజర్వేషన్ల పజిల్ గ్రూప్ రాజకీయాల కుమ్ములాటలు నిధుల ప్రవాహం పల్లె ప్రజల ఆకాంక్షలు ఈ అంశాలన్నీ కలిసి స్థానిక ఎన్నికల ఫలితాలను నిర్ణయించనున్నాయి. దీంతో పల్లెల్లో రాజకీయ జోష్ ప్రస్తుతం 'పవర్ పాలిటిక్స్' కు దారి తీసింది . ఈ రాజకీయ ఉద్రిక్తతకు ప్రజాతీర్పే విరామం పలకనున్నది.

# మండలంలో సర్పంచ్ ఎన్నికల రిజర్వేషన్లు

**మనోహరాబాద్, నవంబర్ 25. సిరి న్యూస్:** డిసెంబర్ నెలలో జరిగే సర్పంచుల, వార్డు మెంబర్ ల ఎన్నికల్లో పోటీ చేయడానికి పలువురు నాయకులు సిద్ధమవుతున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎన్నికల అధికారులు రిజర్వేషన్ల కోసం డ్రా తీశారు. అధికారికంగా వెలువడ్డ రిజర్వేషన్లపై ఎన్నికల్లో పోటీ చేయడానికి సిద్ధమైన ఆశావాహుల్లో ఉత్కంఠ మొదలైంది. గ్రామంలో సర్పంచ్, వార్డ్ మెంబర్ కోసం పోటీ చేయడానికి తర్జనభజన చేసుకుంటున్నారు. మనోహరాబాద్ మండలంలో రిజర్వేషన్లు ఇలా వచ్చాయి. మనోహరాబాద్ బీసీ మహిళ, కాళ్లకల్ జనరల్ మహిళ, చెట్ల గౌరారం జనరల్ మహిళ, దండుపల్లి ఎస్సీ జనరల్, గౌతోజి గూడెం జనరల్, జీడిపల్లి బీసీ జనరల్, కోనాయిపల్లి పిటి బీసీ జనరల్, కొండాపూర్ జనరల్, కూచారం ఎస్సీ మహిళా, లింగారెడ్డిపేట జనరల్, ముప్పిరెడ్డిపల్లి ఎస్సీ జనరల్, పాలాట బీసీ జనరల్, పరికిబండ జనరల్ మహిళ, పోతారం బీసీ మహిళ, రామయపల్లి జనరల్, రంగాయిపల్లి జనరల్ మహిళ, వెంక టాపూర్ - అగ్రహారం జనరల్ స్థానాలకు ఇలా రిజర్వేషన్లు ప్రకటించారు.




ఇదిలా ఉండగా అక్టోబర్ నెలలో ఈసీ ప్రకటించిన రిజర్వేషన్లను కొంత మార్పులు చేసుకున్నాయి. కాళ్లకల్ లో బీసీ మహిళ, రామయపల్లిలో బిసి మహిళా, పరికిబండలో జనరల్ రిజర్వేషన్లు రావడంతో కొంత మేరకు ఆశావాహుల్లో నిరుత్సాహం నెలకొన్ని ఉండేది. ప్రస్తుతం ఈసీ ప్రకటించిన రిజర్వేషన్ల ప్రకారం కాళ్లకల్ లో జనరల్ మహిళ, రామయపల్లిలో జనరల్, పరికిబండలో జనరల్ మహిళ గా ప్రకటించడంతో ఆశావాహుల్లో మరింత ఉత్సాహం నెలకొంది. గత రెండు రోజుల నుండి ఆశావాహులు ఇప్పటినుండే సీక్రెట్ గా సమావేశాలు నిర్వహించుకుంటు న్నారు. తాను పోటీ చేసి గెలిస్తే మీకింత ఇస్తామని ఒప్పందాలు కుదుర్చుకుంటున్నారని పలువురు గుసగుసలాడుకుంటున్నారు. ఇప్పటికే ఎన్నికలలో డబ్బులు ఎలా పంచాలో వ్యూహాలు రచించుకుంటున్నారు. ఈ ఎన్నికలలో ఎంత డబ్బు ఖర్చు అవుతుందో అంచనాలు వేసుకొని ముందుకు సాగుతున్నట్లు తెలుస్తుంది. అలాగే వార్డు లలో రిజర్వేషన్లు అనుకూలించిన నాయకులు మరో వార్డు నుండి పోటీ చేసి గెలుపొందడానికి వ్యూహాలు రచించుకుంటున్నారు. ఆ వార్డులలో కొంతమంది పెద్దలను కలుసుకుంటూ నన్ను ఎలాగైనా నీ వార్డులో వార్డు సభ్యునిగా గెలిపిస్తే నయానో భయానో చెల్లిస్తానని ఒప్పందాలు కుదుర్చుకుంటున్నట్లు తెలుస్తుంది.

# మరమ్మతులు చేసి.. ఇండ్లను అందిస్తాం..

**నిజాంపేట, ప్రతినిధి: నవంబరు 25(సిరి న్యూస్):** అర్హులైన లబ్ధిదారులను కేటాయించేందుకు అన్ని హంగులతో నిర్మాణ మరమ్మతులను పూర్తిచేసి నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ లను అందిస్తామని పిడి మాణిక్యం పేర్కొన్నారు. మండల పరిధిలోని చల్మెడ, కల్వకుంట్ల గ్రామాలలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మంగళవారం ఆయన సందర్శించి దెబ్బతిన్న తలుపులు కిటికీలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇల్లు నిర్మించి చాలా రోజులవుతున్నందున తలుపులు కిటికీలు దెబ్బతిన్నాయని వాటిని మరమ్మతులు చేసి లబ్ధిదారులకు అందించే లా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్, ఇంచార్జీ ఎంపీఓ నరసింహారెడ్డి హౌసింగ్ ఏఈ సంధ్య, కార్యదర్శి రాములు తదితరులు ఉన్నారు.



# జాగ్రత్త పాటించండి

### తూప్రాన్ మున్సిపల్ కమిషనర్





**తూప్రాన్ నవంబర్ 25 సిరి న్యూస్ :** తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని పలు వార్డులలో మంగళవారం ఉదయం సిబ్బంది పనితీరు సందర్శించగా రోడ్డుపైన రైతన్నలు వరి ధాన్యాన్ని ఆరబెట్టే క్రమంలో రోడ్డుపైన వడ్లు ఎండబెట్టడం జరిగింది ఈ వర్షాకాలంలో భారీ వర్షాలు కురువడంతో వరి కోతలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడ్డాయి కోతకు వచ్చిన వరి పొలంలో నీరు ఉండడంతో హార్వెస్టర్ దొరకకపోవడం చాలా ఆలస్యం కావడంతో ముందు నాట్లు వేసిన రైతులు కూడా 15 నుండి 20 రోజుల ఆలస్యంగా వరి కోతలు ప్రారంభించారు కాబట్టి వరి కోతులు కోయడంతో అన్ని వడ్లు ఒకేసారి రావడంతో వడ్లను ఆరబెట్టడానికి అన్ని అనుకూలమైన ప్రదేశాలలో నీరు ఉండడంతో ఇబ్బందికరమైన పరిస్థితి ఏర్పడడంతో అందరూ రైతన్నలు రోడ్లపైన ఆరబెట్టుకుంటున్నారు ప్రతిసారి కన్నా ఈసారి ఎక్కువగా ఉన్నాయి దాన్ని దృష్టిలో పెట్టుకొని వాహనదారులు బైక్ పైన వెళ్లేవాళ్లు కానివ్వండి కారు నడిపేవారు రైతన్నల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని జాగ్రత్తగా వాహనాలను నడుపుతూ గమ్యం చేరాలని మనకోసం మన కుటుంబం సభ్యులు ఇంటి వద్ద ఎదురు చూస్తారు కాబట్టి. జాగ్రత్తగా వాహనాలను నడుపుతూ రైతన్నలకు సహకరించి మన ప్రాణాలను మనం కాపాడుకోవాలి అదేవిధంగా తీవ్రంగా చలి వేస్తుంది కాబట్టి రాత్రి సమయాలలో ఉద్యోగ పరంగా తప్పనిసరి బయటకు వెళ్లాల్సిన పరిస్థితి ఉన్నవారు అర చేతులకు కాళ్లకు గ్లౌజులను ధరించాలని ముందు వాహనాలకు జాగ్రత్తగా ఇండికేటర్ డిప్పర్ లాంటివి వాడుతూ నెమ్మదిగా వెళ్లాలని ప్రజలను ఉద్దేశించి సలహాలు సూచనలు ఇచ్చిన తూప్రాన్ మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి పాల్గొన్నారు.




# పండగలు అయ్యాక చీరల పంపిణీ

- ఎన్నికలు వస్తున్నాయని చీరల పంపిణీ
- చీర ఖర్చు 150 ప్రచారం ఖర్చు 200
- ఇచ్చిన హామీలు తుంగలో తొక్కి చౌకబారు చీరల పంపిణీ నా
- బీఆర్ఎస్ సహాయంలో నిరంతరంగా బతుకమ్మ చీరలు
- డ్వాక్రా మహిళలకు చీరలు.. మిగతా వారికి
- తెలంగాణ సంస్కృతి సాంప్రదాయం బతుకమ్మ
- సాంప్రదాయానికి పట్టం కట్టిన బీఆర్ఎస్
- పాతర పెట్టిన కాంగ్రెస్
- మహిళలను హక్కున చేర్చుకున్న బీఆర్ఎస్
- స్థానిక సంస్థ ఎన్నికల్లో సత్తా చాటుతాం
- మండల బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు సారా రామా గౌడ్

**కౌడిపల్లి నవంబర్ 25 ( సిరి న్యూస్ )** స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న వేళ కాంగ్రెస్ ప్రభుత్వం చీరలు పంపిణీ చేస్తుందని ప్రజలను మభ్యపెట్టడానికి ప్రయత్నం చేస్తుందని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సార రామా గౌడ్ ఆరోపించారు. మంగళవారం మండల కేంద్రమైన కౌడిపల్లిలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ... తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రత్యేకగా నిలిచిన బతుకమ్మ పండగ కు హిందువులకు రంజాన్ కు మైనారిటీలకు, క్రిస్టమస్ కు క్రిస్టియన్లకు గౌరవించి పేదల ఆత్మ గౌరవాన్ని పెంపొందించే విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ గత ప్రభుత్వం హయాంలో ప్రతిష్టాత్మకంగా బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వాటన్నిటిని విస్మరించి ఇందిరమ్మ పేరా చీరల పంపిణీ చేయడం ఇంతవరకు సమంజసమన్నారు. స్థానిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రజలను మభ్యపెట్టడానికి చీరలను పంపిణీ చేస్తుందని అన్నారు. అందించే చీరలు కేవలం డ్వాక్రా మహిళల కే అందిస్తే మిగతా వారి పరిస్థితి ఏంటని వారిని ప్రభుత్వం అవమానించినట్టు కాదా అని అన్నారు డ్వాక్రా మహిళల్లోనూ కొంతమందికే చీరలు వస్తున్నాయని మహిళలు మండిపడుతున్నారని అన్నారు.. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో 10 సంవత్సరాలుగా నిరంతరంగా చీరలు పంపిణీ చేశామని గుర్తు చేశారు నాడు చీరలను చూసి వ్యంగంగా మాట్లాడిన వారు నేటి చీరలను చూసి ఏం మాట్లాడతారని ఆయన ప్రశ్నించారు. చీరల ఖర్చు 150 అయితే దాని ప్రచారం చేసే ఖరిదు 200 అవుతుందని ఎద్దేవా చేశారు. యూనిఫామ్ మాదిరిగా చీరలు ఉన్నాయని కాంగ్రెస్ ప్రభుత్వం గోరంత దానికి కొండంత ప్రచారం చేస్తున్నారని ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని అన్నారు. 6 గ్యారంటీలను తుంగలో తొక్కి రోజుకో నాటకమాడుతుందని ప్రభుత్వాన్ని దిగబట్టారు. మహిళలకు 2500 , తులం బంగారం, మహిళలకు స్కూటీ ఇస్తానని చెప్పి మాట తప్పి చీరలు పంచుతున్నాడని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని జిమ్మిక్కులు చేసినప్పటికీ స్థానిక సంస్థ ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటుతుందని ఆయన జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు





# నాణ్యత ప్రమాణాలు పాటించాలి

- ఏఓ సోమలింగారెడ్డి

**నిజాంపేట,ప్రతినిధి: నవంబరు 25(సిరి న్యూస్)** నాణ్యత ప్రమాణాలు పాటించి రైతులు మద్దతు ధర పొందాలని వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని నందగోకుల్, నస్కల్ గ్రామాలలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి తేమ శాతాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు చేయడానికి తగిన చర్యలను వెంటనే చేపట్టాలని ఐకెపి, పిఎసిఎస్ కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారిని శ్రీలత, నిర్వాహకులు తదితరులు ఉన్నారు.

# విద్యార్థులకు బ్యాగుల పంపిణీ



**మనోహరాబాద్, నవంబర్ 25. సిరి న్యూస్ :** మండలంలోని గౌతోజిగూడ తాజా మాజీ సర్పంచ్ రేణు కుమార్ సొంత ఖర్చులతో గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాల, అంగన్వాడి విద్యార్థులకు బ్యాగుల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. మంగళవారం ఈ కార్యక్రమానికి నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి హాజరు కాగా విద్యార్థులకు ఆమె చేతుల మీదుగా బ్యాగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో, అంగన్వాడి కేంద్రాలలో చదువుకునే విద్యార్థులకు మానవతా దృక్పథంతో ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి సహాయ, సహకారాలు అందించి ఉన్నత విద్యకు ప్రోత్సహించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనుబాబు , గ్రామ సెక్రటరీ నవీన్, మాజీ ఎంపీపీ హరికృష్ణ, మాజీ జిల్లా గ్రంథలయ చైర్మన్ చంద్రగౌడ్ , మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమణగౌడ్, వెంకటరెడ్డి, మన్సూర్, మాజీ సర్పంచ్ లు పూల అర్జున్, మాధవరెడ్డి, నాయకులు లక్ష్మణ్ సింగ్, ఉపాధ్యాయుడు గురివి నాయుడు, అంగన్వాడీ టీచర్లు కవిత, స్వరూప , గ్రామ కమిటీ అధ్యక్షుడు స్వామి, నాగరాజు, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల వల్లే అనర్థాలు

**నిజాంపేట, ప్రతినిధి: నవంబరు 25(సిరి న్యూస్)** బాల్య వివాహాల వల్ల కలిగే అర్థాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని విజన్ ఎన్జీవో నిర్వాహకులు సంజీవ్ తెలిపారు. మండల పరిధిలోని వెంకటాపూర్ కే గ్రామంలో మంగళవారం రోజున గ్రామస్థాయి బాలల రక్షణ కమిటీ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి బాల్య వివాహాలపై ప్రతిజ్ఞ చేశారు. అనంతరం మాట్లాడుతూ బాలల హక్కు పరిరక్షణ, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలించడం మన అందరి బాధ్యతని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారిని రమ్యశ్రీ, కార్యదర్శి ప్రేమ, ప్రధానోపాధ్యాయులు స్వప్న, అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు ఫీల్డ్ అసిస్టెంట్ తదితరులు ఉన్నారు.



# రిజర్వేషన్లు పేరుతో కాంగ్రెస్ మోసం చేసింది

- స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు కోసం సమిష్టిగా కృషి చెయ్యాలి.
- మాజీ డిప్యూటీ స్పీకర్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు యం. పద్మ దేవేందర్ రెడ్డి.




**మెదక్ ప్రతినిధి:నవంబర్ 25(సిరి న్యూస్)** బీసీలకు 42శాతం శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాన్ని బీసీలకు వివరించాలని పార్టీ శ్రేణులకు మాజీ డిప్యూటీ స్పీకర్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు యం. పద్మ దేవేందర్ రెడ్డి సూచించారు. మంగళవారం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ శేరి.సుభాష్ రెడ్డి మెదక్ నియోజకవర్గ ఇన్చార్జ్ కంఠరెడ్డి.తిరుపతిరెడ్డి, మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ అరేళ్ళ మల్లికార్జున్ గౌడ్,పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ళ ఆంజనేయులు, పార్టీ నాయకులతో కలసి నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ...బీసీ రిజర్వేషన్ 42శాతం చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు.ఈ రిజర్వేషన్ ప్రక్రియలో 20శాతం కూడా సరైన పద్ధతిలో జరగలేదన్నారు. కామారెడ్డి డిక్లేషన్ మీటింగ్లో రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం బీసీలకు 42శాతం శాతం రిజర్వేషన్ కల్పిస్తామని గొప్పలు చెప్పిన ప్రభుత్వం, ఇప్పుడు రిజర్వేషన్ ప్రక్రియలో ఎస్సీ ఎస్టీ బీసీలకు ఇబ్బంది చేసి తీవ్రమైన అన్యాయం చేసిందని ఆరోపించారు.ఈ రిజర్వేషన్ ఏ రకంగా చేశారు ,ఏ కమిషన్ ద్వారా చేసారని వివరాలు బయట పెట్టాలన్నారు. కమిషన్ ఇచ్చిన రిపోర్టును ఎందుకు బయట పెట్టలేరని ప్రశ్నించారు. రిజర్వేషన్ ప్రక్రియ చేసిన వివరాలను బయట పెట్టాలని డిమాండ్ చేశారు. నిన్న వచ్చిన రిజర్వేషన్ సరైన పద్ధతిలో చేయలేదన్నారు. చేగుంట మండలం వల్లభాపూర్ గ్రామంలో ఒక బీసీ వార్డ్ మెంబర్ కూడా రిజర్వేషన్ రాలేదు అన్నారు. అదేవిధంగా శంకరంపేట్ మండలం రుద్రారం గ్రామంలో ఒక బీసీకి కూడా రిజర్వేషన్ వార్డ్ మెంబర్ రాలేదన్నారు. పాపన్నపేట మండలం కొత్తపల్లి గ్రామంలో ఒక ఎస్సీ రిజర్వేషన్ వచ్చిందన్నారు , అదేవిధంగా కొత్త లింగాయపల్లి గ్రామంలో ఒక ఎస్సీ రిజర్వేషన్ మాత్రమే వచ్చింది, నర్సింగ్ మండలం జప్తిశివనూర్ గ్రామంలో ఒక బీసీ రిజర్వేషన్ వచ్చింది. ఈ రిజర్వేషన్ ప్రక్రియలో ఎస్సీ ఎస్టీ బీసీలకు తీవ్రమైన అన్యాయం చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం పైన ఆరోపణలు చేశారు. రిజర్వేషన్ ప్రక్రియలో భాగంగా అన్ని గ్రామాలలో సరైన పద్ధతిలో రిజర్వేషన్ జరగలేదు. ఏదో ఎన్నికలు పెట్టాలనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రిజర్వేషన్లు డిక్లర్ చేశారు. ప్రజలపై సిద్ధ శుద్ధి లేని ప్రభుత్వమే కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. ఎస్సీ బీసీ ఎస్టీ తీవ్రమైన అన్యాయం చేసి ఏదో ఎన్నికలు పెడుతున్నామంటే పెడుతున్నారని మండిపడ్డారు. స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. బీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించే బాధ్యత ప్రతీ నాయకుడిపైనా ఉందని, ప్రతీ గ్రామంలో నాయకులు తదుపరి కార్యాచరణపై సిద్ధంగా ఉండాలని సూచించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైన విషయాన్ని ప్రజలకు వివరించాలని సూచనలిచ్చారు.ప్రజలకిచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో రేవంత్ ప్రభుత్వం అన్నివిధాలా వైఫల్యం చెందిందని విమర్శించారు.ఈ మీడియా సమావేశంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ రెడ్డి,మాజీ కౌన్సిలర్లు విశ్వం ఆర్కే శ్రీనివాస్ భీమరి కిషోర్,మాయ. మల్లేశం, మెదక్ మాజీ ఎంపీపీ కిష్టయ్య, మెదక్, హవెలిఘనపూర్, శంకరంపేట్ ఆర్, పాపన్నపేట్ మండల పార్టీ అధ్యక్షులు ఎం.అంజ గౌడ్,సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి,పట్లోరి. రాజు, విష్ణువర్ధన్ రెడ్డి,పట్టణ, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి

### తూప్రాన్ మండలం లో పోస్టుమాట్రిక్ హాస్టల్స్ ఏర్పాటు చెయయాలి




**తూప్రాన్ నవంబర్ 25 సిరి న్యూస్** ఎస్ ఎఫ్ ఐ మెదక్ జిల్లా కార్యదర్శి అజయ్ కుమార్ జిల్లా ఉపాధ్యక్షులు ఆంజనేయు ఆధ్వర్యంలో మంగళవారం రోజు తూప్రాన్ టౌన్ లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్ ఎఫ్ ఐ మెదక్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తూప్రాన్ డివిజన్ కేంద్రంలో విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం ఆర్డి ఓ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా తూప్రాన్ మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని అలాగే ఇంటర్ విద్యార్థులకు పోస్ట్ మెట్రిక్ హాస్టల్స్ ఏర్పాటు చేయాలని ర్యాలీ నిర్వహించడం జరిగింది ఇప్పటికే ఈ డివిజన్ కేంద్రంలో విద్యార్థులు ఇంటర్ చదివిన తర్వాత డిగ్రీ చదవాలంటే దూరప్రాంతాలకు ఇతర జిల్లాలకు వెళ్లాల్సిన పరిస్థితి కనిపిస్తుంది ఇటు గజ్వేల్ అటు నర్సాపూర్ లేదా సంగారెడ్డి వెళ్లాల్సిన పరిస్థితి కనిపిస్తుంది విద్యార్థులు కూడా తీవ్ర ఇబ్బందులు మధ్యన చదువుకోవాల్సిన పరిస్థితి కనిపిస్తుంది ఇప్పటికే మెదక్ జిల్లాలో అన్ని వసతులు ఉన్న తూప్రాన్ డివిజన్ కేంద్రం చాలా పెద్దది అలాగే మున్సిపల్ కేంద్రంగా ఏర్పడిన తరువాత కూడా ఇప్పటికే ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేకపోవడం సిగ్గుచేటు ప్రభుత్వము తక్షణమే మంజూరు చేసే విద్యార్థులకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి అలాగే ఇంటర్ చదివేటువంటి విద్యార్థులకు పోస్టుమెంటరీ హాస్టల్స్ ఏర్పాటు చేయాలి దాదాపు చుట్టుపక్కల నుండి 20 నుంచి 25 కిలోమీటర్ల దూరం నుంచి వచ్చి చదువుకుంటున్నటువంటి పరిస్థితి వాళ్లకు పోస్ట్ మెట్రిక్ హాస్టల్ ఏర్పాటు చేసే విద్యార్థులు హాస్టల్ లోనే ఉంటూ చదువుకోవడానికి అన్ని వస్తువులు కల్పించాలని ఎస్ ఎఫ్ ఐ విద్యార్థి సంఘం కోరుతున్నది అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేస్తానని చెప్పి విడుదల చేయనటువంటి పరిసితి ఉంది గతంలో 300 కోట్లు టోకెన్ రూపంలో వచ్చి ఇంకా 600 కోట్ల రూపాయలు విడుదల చేస్తానని చెప్పి ఇప్పటివరకు 150 కోట్లు మాత్రమే విడుదల చేసినటువంటి పరిస్థితి ఇప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ కూడా విద్యార్థుల పట్ల మొండి వైఖరి వహిస్తావున్నది అలాగే వాళ్ళ అధికారంలోకి వచ్చే ముందే తమ మేనిఫెస్టోలో ప్రతి మూడు నెలలకు ఒకసారి విద్యార్థులకు వచ్చేటువంటి స్కాలర్షిప్ ఈజ్ నెంబర్ విడుదల చేస్తానని చెప్పేసి దాదా మూడు దఫాలుగా విడుదల చేశారు అని చెప్పి హామీ ఇచ్చినటువంటి పరిస్థితి కానీ ఎక్కడ కూడా విద్యార్థుల సమస్యలు వినకుండా మొండివైఖరి వహిస్తావున్నది స్కాలర్షిప్ ఫీజు రియంబర్మెంట్స్ విడుదల చేయాలని అడిగినప్పటికీ విజిలెన్స్ దాడులు చేయడం చాలా మొండివైఖరి వహిస్తుంది రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే తూప్రాన్ మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల అలాగే ఇంటర్ విద్యార్థులకు పోస్టుమట్రిక్ హాస్టల్ విద్యార్థులకు వచ్చేటువంటి స్కాలర్షిప్ ఫీజు విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం లేనియెడల ప్రభుత్వాన్ని గద్దె దించేంతవరకు పోరాటాలు నిర్వహిస్తామని ఉద్రుక్తం చేస్తామని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అజయ్ కుమార్ అలాగే ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఆంజనేయులు తూప్రాన్ డివిజన్ సహాయ కార్యదర్శి కార్తీక్ తూప్రాన్ డివిజన్ కమిటీ బాధ్యులు లక్ష్మణ్ అఖిల్ శివాజీ రమేష్ పోచయ్య ఇతర కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు



# ఘనంగా రేణుకా మాతా అభిషేకం

కొల్చారం నవంబర్ 15 ( సిరి న్యూస్ ) : ఆదిశక్తి పరాశక్తి రేణుకా ఎల్లమ్మను దర్శించుకుంటే అన్ని శుభాలే కలుగుతాయని కాముగారి శ్రీకాంత్ గౌడ్ శ్రీజ (శిరీష ) కుటుంబ సభ్యులు అన్నారు. మండల కేంద్రం కొల్చారంలో శ్రీ రేణుక ఎల్లమ్మ 5 వ వార్షికోత్సవము ఆనంతరం 27 వ మంగళవారం నాడు మంగళపర్తి గ్రామానికి చెందిన శ్రీకాంత్ గౌడ్ శ్రీజ (శిరీష) కుటుంబ సభ్యులచే శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో అభిషేక, అలంకరణ, అర్చన కార్యక్రమం నిర్వహించగా ఆలయ అర్చకులు బస్వరాజ్ శర్మ మంత్రో చ్ఛహరణల మధ్య ఘనంగా జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించారు . ఈ కార్యక్రమంలో రామకృష్ణ గౌడ్, కిరణ్ గౌడ్, భరత్ గౌడ్, శరత్,సురేష్ గౌడ్,సత్యనారాయణ, నర్సిములు గౌడ్,శేఖర్ గౌడ్, సుధాకర్ గౌడ్, నారాయణ గౌడ్, రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం ముందుకు

- మహిళలని కోటీశ్వరులు చేయడమే లక్ష్యం
- ఇది ప్రజా ప్రభుత్వం మహిళల, రైతుల పక్షపాతి
- ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు




**చిన్న శంకరంపేట నవంబర్ 25 (సిరి న్యూస్):** <మహిళా సాధికారత దిశగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. మంగళవారం చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో జరిగిన మహిళా స్వయంసహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, అదనపు కలెక్టర్ నగేష్ తో హాజరయ్యారు. మెదక్ జిల్లాకు సంబంధించి 30 కోట్ల రూపాయలునియోజకవర్గానికి సంబంధించి రెండు కోట్ల 88 లక్షల రూపాయల చెక్కులను అందజేశారు. చిన్న శంకరంపేట మండలంలోని కోరిపల్లి గ్రామానికి చెందిన లబ్దిదారులకు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలన్న రాష్ట్ర ప్రభుత్వ సంకల్పానికి నిదర్శనంగా మరో సారి రాష్ట్రంలోని మూడు లక్షల 50 వేల స్వయం సహాయక మహిళా సంఘాలకు 304 కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలను ప్రభుత్వం అందించనుందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వడ్డీ లేని రుణాలను మూడో విడత అందించేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందనీ అన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండుసార్లు వడ్డీ లేని రుణాలను ఇచ్చిన విషయం తెలిసిందే అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మహిళలను కోటీశ్వరులుగా చేస్తామని, వారి కాళ్ళ మీద వారిని నిలబడేలా తీర్చిదిద్దికుటుంబాలను అభివృద్ధి చేసేందుకు. తద్వారా మహిళలు ఆర్థికంగా ఎదిగి స్వయం సమృద్ధి సాధించేందుకు చర్యలు తీసుకుంటామన్న ప్రజా ప్రభుత్వ హామీ మేరకు మహిళలకు అన్ని రంగాలలో అవకాశాలు కల్పిస్తున్నదనీ అన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించిందనీ అన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ మహిళా సంఘాల కు పాఠశాల విద్యార్థుల యూనిఫామ్స్ కుట్టే పనిని, అమ్మ ఆదర్శ పాఠశాల పనులను అప్పగించిందని అన్నారు. బ్యాంకు లింకేజీ ద్వారా రుణాలను కల్పించడం, ఇటీవల కాలంలో పెట్రోల్ బంకుల నిర్వహణను కూడా మహిళలకు అప్పగించిందనీ, అంతేకాక ప్రతి జిల్లా కేంద్రంలో ఎంపిక చేసిన ప్రాంతాలలో మహిళా శక్తి క్యాంటీన్లను ఏర్పాటు చేయడమే కాకుండా, వికలాంగులు, జెండర్ సమస్యల కోసం సామాజిక కార్యక్రమాల నిర్వహణను. గ్రామ సంఘాలకు, మండల సమాఖ్యలకు భవనాల నిర్మాణం వంటి అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వం కల్పిస్తుందని అన్నారు. ఇందులో భాగంగానే ప్రతి సంవత్సరం మహిళలకు వడ్డీ లేని రుణాలను పెద్ద మొత్తంలో ఇస్తున్నారాని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, చిన్న శంకరంపేట మాజీ సర్పంచ్ రాజిరెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సాన సత్యనారాయణ మాజీ ఎంపీపీ అరుణ ప్రభాకర్ మాజీ ఉపసర్పంచ్ చిరంజీవి సుధాకర్ రాజశేఖర్ రెడ్డి మోహన్ నాయక్ రాజాసింగ్ శ్రీనివాస్,వెంకటేష్, ముత్తిగల్ల రామచందర్ కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు,మహిళా సంఘాల నాయకులు అధికారులు తదిరులు పాల్గొనారు.



# డంపింగ్ యాడ్లలో చెత్తాచెదారాన్ని వేసేలా చూడాలి

- కలెక్టర్ కు వినతిపత్రం

**అల్లాదుర్గం, సిరి న్యూస్ (నవంబర్ 25) :** మండలంలోని ఆయా గ్రామాలలో డంపింగ్ యాడ్లకు చెత్తా చెదరాన్ని తరలించడం లేదని మంగళ వారం అల్లాదుర్గం అసెంబ్లీ సాధన సమితి అధ్యక్షులు బ్రహ్మం కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అల్లాదుర్గం మండలంలో చెత్త ప్రాసెసింగ్ చేయడం లేదని ఇష్టానుసారంగా చెత్తను పారవేస్తున్నారని , డంపింగ్ యార్డులు, పంచాయతీలకు ట్రాక్టర్లు ఉన్న చెత్తాచెదారం, మురికి ప్రాసెసింగ్ చేయకుండా సంబంధిత అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. మండలంలోని నడుమి తాండ, అల్లాదుర్గం, ముస్లాపూర్, గడి పెద్దాపూర్ సీతానగర్ తో పాటు పలు గ్రామాలలో చెత్తాచెదారాన్ని డంపింగ్ యార్డులలో వేయడం లేదని, ప్రాసెసింగ్ ఏమాత్రం చేయడం లేదని పేర్కొన్నారు, స్వచ్ఛ భారత్ మిషన్ కింద తెలంగాణ ప్రభుత్వం కోట్లాది రూపాయలతో ఎంతో ప్రతిష్టాత్మకంగా డంపింగ్ యార్డ్ లను నిర్మించి చెత్త రహిత గ్రామాలుగా తీర్చిదిద్ది, ప్రజా పరిశుభ్రత ప్రోత్సహించడం, కాలుష్యం, అపరిశుభ్రత లేని రాష్ట్రంగా తీర్చిదిద్దాలని సంకల్పంతో ఈ కార్యక్రమం చేపట్టిన ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపంతో ఈ కార్యక్రమం నీరు గారుతోందని ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి డంపింగ్ యార్డులు ఉపయోగంలోకి తేవాలని వినతిపత్రంలో కోరారు.

# భగలాముఖి శక్తిపీఠంలో ఘనంగా యాగమండపం ప్రారంభం

- హాజరైన టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్,
- ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి
- మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి

**శివ్వంపేట, నవంబర్ 26 (సిరి న్యూస్):** మండల కేంద్రం శివ్వం పేటలో కొలువైన బగలాముఖీ శక్తిపీఠం ఆవర ణలో నూతనంగా నిర్మించిన యాగమంటపాన్ని మంగళవారం ఘనంగా ప్రారంభించారు వేద పండితుడు, బగ లాముఖీ ఉపాసకులు శాస్త్రుల లక్ష్మీ వేంకటేశ్వర శర్మ దంపతులు సొంత నిధులతో యాగ మంటపాన్ని నిర్మించారు. మంగళవారం ఉదయం వేద పండితుడు వెంకటేశ్వర శర్మ గంగవరం నారాయణ శర్మ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. ఉదయం ధ్వజారోహణము, గోపూజ, గౌరీగణపతి పూజ, స్వస్తి పుణ్యాహవాచనము, నాందీ సువర్ణాభ్యుదయికము, దేవతా ఆహ్వానము, అంకురార్పణము, పంచగవ్యప్రాశనములు, రక్షోఘ్న మంత్ర పఠనము, ఆచార్యాదిరుత్విగ్వరణము, కంకణ ధారణము, అగ్ని మథనము, యాగశాల ప్రదక్షిణ పశ్చిమదిక్పూజా పూర్వక యాగ శాలాప్రవేశం, అఖండ దీప స్థాపన, నవగ్రహ వాస్తు మండపారాధన ప్రధాన దేవతాకలశ స్థాపన అగ్ని ప్రతిష్ఠ, మహాగణపతి హోమము నవగ్రహ వాస్తుమండల దేవతా మంత్ర హోమములు, ప్రధాన దేవతామంత్ర హవనము, శ్రీ బగలాముఖీ అమ్మవారి మూర్తి అగ్న్యుత్తారణ పూర్వకబింబశుద్ధి. జలాధివాసము, ధాన్యాధివాసము, శయ్యాధివాసము, మూర్తిప్రతిష్ఠ, మహాపూజ, పూర్ణాహుతి, అవభృథము, మహానీరాజనం, అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణము, చేశారు



## హాజరైన టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

శివ్వంపేట మండలంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ప్రసిద్ధ శ్రీ భగలాముఖి శక్తిపీఠంలో జరుగుతున్న యాగశాల ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. శ్రీ భగలాముఖి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి ఆశీస్సులు పొందారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రెడ్డిపల్లి ఆంజనేయులు జిల్లా గ్రంథాలయ శాఖ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి, నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి ,టిఆర్ఎస్ సీనియర్ నాయకులు పబ్బ రమేష్ గుప్తా మాజీ జిల్లా కోఆప్షన్ సభ్యులు మన్సూర్ మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొడకా సుదర్శన్ గౌడ్, శివంపేట్ పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామి రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు చింతల కర్ణాకర్ రెడ్డి, శివంపేట్ మండల మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు లావణ్య మాధవరెడ్డి ,కాంగ్రెస్ పార్టీ నాయకులు కొడకంచి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు





## పబ్బ అంజయ్య రమవ్వ జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమం

భగలాముఖి శక్తి పీఠం స్థలదాత పబ్బ రమేష్ గుప్తా తల్లిదండ్రులు పబ్బ రామమ్మ అంజయ్య గుప్త జ్ఞాపకార్థం శివ్వంపేట మాజీ జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా ఆలయ దర్శనానికి విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో, ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి పబ్బా మహేష్ గుప్తా మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానం ఎంతో గొప్పదని బగలాముఖి అమ్మవారి సన్నిధిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా అన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో సమీక్ష

**చేగుంట నవంబర్ 25,సిరి న్యూస్ :** చేగుంట మండలంలోని చందాయిపెట్ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద 30 మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులతో హౌసింగ్ ఏఈ రియాజుద్దీన్ సమావేశాన్ని నిర్వహించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేయడం విషయమైసమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా ఏఈ రియాజుద్దీన్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం లో భాగంగా లబ్దిదారులకు ఎదురవుతున్న సమస్యలను లబ్దిదారులతో అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యి ఇప్పటివరకు మార్కింగ్ చేయని లబ్దిదారులతో ఆయన చర్చించారు. త్వరగా మార్కింగ్ పనులను పూర్తి చేసుకోవాలన్నారు. మార్కాట్ చేసి ఇప్పటి వరకు ఇండ్ల నిర్మాణాలు ప్రారంభించనిల



బ్దిదారులు నిర్మాణాలను ప్రారంభించాలని సూచించారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు హౌసింగ్ ఏఈ ని మాకు కేవలం ఇసుక తోనే ఇబ్బంది అవుతుందని మాకు త్వరలో ఈ సమస్యను పరిష్కరించాలని కోరగా, వెంటనే స్పందించిన ఏ ఈ మీకు రెండు రోజుల్లో ఎంపీడిఓ తో మాట్లాడి ఇసుక ఇస్తానని చెప్పారు. ఈ సమావేశంలో గ్రామ పంచాయతీ సెక్రటరీ కృష్ణ, హౌసింగ్ ఏఈ రియాజుద్దీన్, , కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# తాళం వేసిన ఇంట్లో చోరీ

తూప్రాన్ నవంబర్ 25 సిరి న్యూస్ : తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని హై స్కూల్ ఎదురుగా ఉన్న ఓ కాలనీలో మహమ్మద్ అష్రఫ్ అతని భార్య రెండు రోజుల క్రితం హైదరాబాదులోని అమ్మగారి దగ్గరకు వెళ్లడంతో సోమవారం రోజు రాత్రి అష్రఫ్ అతని తల్లి వద్ద పడుకోవడానికి వెళ్లడంతో తను ఉంటున్న రెండవ ఫ్లోర్లు ఇంటికి తాళం వేసి తన అమ్మగారి దగ్గర నిద్రించి ఉదయం సుమారు7:45. గంటలకు లేచి చూడగా ఇంటి తాళం పగలగొట్టి బెడ్రూంలోని బెడ్డు పైన బట్టలన్నీ చిందర వందరగా పడేసి ఉండడంతో లోపలికి వెళ్లి చూడగా కబోర్డ్ ను పగలగొట్టి అందులో ఉన్న బంగారు ఆభరణాలు సుమారు ఆరు తులాలు వెండి ఆభరణాలను సుమారు దొంగిలించారని తూప్రాన్ పిఎస్ లో కంప్లైంట్ ఇచ్చిన మహమ్మద్ అష్రఫ్ తెలిపిన వివరాలు సుమారు ఏడు తులాల బంగారు ఆభరణాలు ముప్పాయి ఏడు తులాల వెండి ఆభరణాలను ఇరవై వేలకు రూపాయలు నగదు దొంగిలించారని తెలిపాడు







# ఉచితంగా వైద్య శిబిరం

**చిన్నశంకరంపేట నవంబర్ 25 (సిరి న్యూస్) :** మంగళవారం రోజున గ్రామం జంగరాయి మండలం శంకరంపేట్ కార్యదర్శి శైలజ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బందెల ప్రభాకర్ ఆధ్వర్యంలో ఉచితంగా మెగా శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో బీపీ షుగర్ పరీక్షలు మరియు కంటి పరీక్షలతో పాటు సేవి ముక్కు గొంతు వరిబీజం . థైరాయిడ్ గడ్డ లు. గర్భసంచికి సంబంధించిన సమస్యలు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చర్మ సమస్యలు ముఖాల నొప్పులు నడుము నొప్పులు ఊపిరితిత్తులు సమస్యలు చూసి మందులు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమమునకు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది ఈ వైద్య శిబిరంలో 120 మందికి షుగర్ బిపి టెస్టులు చేయడం జరిగింది. ఆపరేషన్ పరీక్షలు అవసరం ఉన్న వాళ్ళు 36 మందిని రిఫేర్ రాయడం జరిగింది. వీరిని లేడీస్ హాస్పటల్ కు తరలించి ఉచిత ఆపరేషన్లు పరీక్షలు చేయడం జరుగుతుంది ఈ వైద్య శిబిర కార్యక్రమంలో డాక్టర్లు మేఘన ఉష వర్షిత అభిజ్ఞ మార్కెటింగ్ ఇన్చార్జి కుమారస్వామి నాగార్జున బాలకృష్ణ కవిత ఝాన్సీలు పాల్గొనడం జరిగింది.



# బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్

- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ మోసం చేసింది
- స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు కోసం సమిష్టిగా కృషి చేయాలి
- ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇచ్చాకే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలి
- చిలిపిచేడ్ మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు కర్రోళ్ల హనుమంతు



**చిలిపిచేడ్ నవంబర్ 25( సిరి న్యూస్):** మెదక్ జిల్లా చిలిపిచేడ్ మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు కర్రోళ్ల హనుమంతు మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కాంగ్రెస్ ఎన్నికల హామీల్లో భాగంగా ఇచ్చినటు వంటి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని అన్నారు. 42 శాతం రిజర్వేషన్లు ఇస్తున్నట్లు ప్రకటించిన వెంటనే కోర్టు కేసు అనే నాటకానికి తెర లేపి స్థానిక సంస్థల ఎన్నికల ను వేసి తీర ఇప్పుడేమో కోర్టులు ఒప్పుకోవడం లేదని కుంటి సాకులు చెప్పి బీసీలను మోసం చేస్తూ కేవలం 50 శాతానికి లోబడే రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్తున్నామని ప్రకటించడం రేవంత్ సర్కార్ వైఫల్యానికి పరాకాష్ట అని మండిపడ్డారు. ప్రభుత్వం రెండు సంవత్సరాలుగా ప్రజలు మోసం ఇస్తున్నారు రేవంత్ సర్కార్ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వకుండా స్థానిక సంస్థల ఎన్నికలకు ముందు ఓట్ల కోసం ఏలా బీసీలను ఓట్లు అడిగే అర్హత లేదని మండిపడ్డారు.ప్రభుత్వం వెళ్లినట్లయితే బీసీలంతా రేవంత్ సర్కార్ కి తగిన గుణపాఠం చెబుతారని ఈ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటమి తప్పదని హెచ్చరించారు. అందువలన ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాకే ఎన్నికలకు వెళ్లాలని కోరారు.

# చేగుంట మార్కెట్ కమిటీ చైర్మన్ గా తాడేపు వెంగళరావు

చేగుంట నవంబర్ 25,సిరి న్యూస్ : చేగుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా రెడ్డిపల్లి గ్రామానికి చెందిన తాడేపు వెంగల్ రావు ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.మండలం లో సి హెచ్ శ్రీనివాస్ రెడ్డి కి నమ్మిన బంటుగా ఉంటూ మండలంలో తన వంతుగా కాంగ్రెస్ పార్టీ కి సేవలు అందించారు, ఈ సందర్భంగా తాడేపు వెంగళరావు మాట్లాడుతూ తనకు ఈ పదవి ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,రావడానికి కృషిచేసిన దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి కి, జిల్లా ఇన్చార్జ్ మంత్రి వివేక్ కి, జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ కి, మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు కి, మండల నాయకులకి ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.





# కాంగ్రెస్ పార్టీలో కుమ్ములాటలు!





- టీపీసీసీ అధ్యక్షుని సమక్షంలో బహిర్గతం
- ★ శివ్వంపేట కాంగ్రెస్‌లో గ్రూపు తగాదాలు
- ★ రెండు వర్గాల మధ్య తోపులాట
- ★ శివ్వంపేట భగలాముఖి ఆలయంలో మహేశ్‌కుమార్ గౌడ్ ప్రత్యేక పూజలు

**శివ్వంపేట, నవంబర్ 25(సిరిన్యూస్):** నర్సాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో వర్గపోరు బహిర్గతమైంది. గతకొంత కాలంగా కాంగ్రెస్‌లో గ్రూపు విబేధాలు తారాస్థాయికి చేరాయి. మంగళవారం నాడు టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ సమక్షంలోనే శివ్వంపేట కాంగ్రెస్ నేతలు గొడవకు దిగారు. స్థానిక శ్రీ భగలాముఖి అమ్మవారి ఆలయంలో యాగశాల మండపం ప్రారంభోత్సవానికి టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ప్రత్యేకంగా హాజరయ్యారు. ఈ సమయంలోనే ఆయనకు స్థానిక కాంగ్రెస్ నేతలు భారీ స్వాగతం ఏర్పాటు చేశారు.

క్రేన్ సహాయంతో గజమాలను వేయడానికి ప్రయత్నించగా ఒక్కసారిగా రభస ప్రారంభమైంది. గజమాల తాము వేస్తామంటే తామంటూ గొడవకు దిగారు. దీంతో ఒక్కసారిగా వాతావరణం రణరంగంగా మారింది. ఒకరిపై ఒకరు దూషణలు చేసుకుంటూ తోపులాటకు దిగారు. దీంతో ఉద్రిక్త పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి పోలీసులు నానా తంటాలు పడ్డారు. చివరికి ఇరువర్గాలను చెదరగొట్టి పరిస్థితిని చక్కదిద్దారు.

### బయటపడ్డ అంతర్గత కుమ్ములాటలు...

నర్సాపూర్ నియోజకవర్గంలో గత కొంతకాలంగా కాంగ్రెస్ పార్టీలో అంతర్గత కుమ్ములాటలు కొనసాగుతున్నాయి. రెండు, మూడు గ్రూపులుగా విడిపోయి ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా మారాయి. మొన్నటి వరకు అంతర్గతంగా ఉన్న విబేధాలు డీసీసీ అధ్యక్షుని ఎన్నిక తర్వాత మరింత ఊపందుకున్నాయని విశ్వసనీయ సమాచారం. నర్సాపూర్ నియోజకవర్గంలో ఇంచార్జిగా ఉన్న ఆవుల రాజిరెడ్డి, డీసీసీ అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్, మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ సుహాసినీరెడ్డి వర్గాలుగా విడిపోయినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే శివ్వంపేటలో జరిగిన కార్యక్రమంలో టీపీసీసీ చీఫ్ సమక్షంలోనే గ్రూపు విబేధాలు బయటపడ్డాయి. శివ్వంపేటలో ఆవుల రాజిరెడ్డి వర్గీయులు, ఆంజనేయులుగౌడ్ వర్గీయుల మధ్య గొడవ జరిగినట్లు తెలిసింది.



### పూజలో పాల్గొన్న అధికార, ప్రతిపక్షం నేతలు...

శివ్వంపేటలోని శ్రీ భగలాముఖి అమ్మవారి శక్తిపీఠంలో యాగశాల మండపం ప్రారంభోత్సవ పూజలో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్ పాల్గొన్నారు.

అమ్మవారి ఉపాసకులు శాస్త్రుల వేంకటేశ్వరశర్మ ఆధ్వర్యంలో మహేశ్ కుమార్‌గౌడ్‌కు శాలువాతో సన్మానించారు. అనంతరం ఆయన ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, స్థానిక ఎమ్మెల్యే సునీతారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మదన్‌రెడ్డి, మైనంపల్లి హన్మంతరావు, మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి, మాజీ జడ్పీటీసీ పబ్బ మహేశ్‌గుప్తా, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొడకంచి సుదర్శన్‌గౌడ్, మాజీ ఎంపీపీ హరికృష్ణ, బీఆర్ఎస్ నాయకులు రమణాగౌడ్, చంద్రాగౌడ్, మన్సూర్, కాంగ్రెస్ నాయకులు కొడకంచి శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. కాగా పబ్బ అంజయ్య, రామవ్వ జ్ఞాపకార్థం పబ్బ రమేశ్‌గుప్త కుటుంబీకులు అన్నదానం నిర్వహించారు.